Visakha
Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారము

హారిక, హాసిని
కేటరింగ్ & కుకింగ్
All Function Catering (Veg) Order Taken
Ph: 8985488221, 9494322601
పెద్దగదిలి, సింహాగిరి కాలనీ, విశాఖపట్నం
ప్రోప్రైటర్
సంతోష్‌కుమార్ గారు

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 162 విశాఖపట్నం, 06 ఏప్రిల్ 2024 శనివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

బిజేపీ లక్ష్యం నెరవేరాలంటే మహారాష్ట్ర కీలకం

కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి అవసరమైన కనీస సంఖ్యా బలం (మ్యాజిక్ ఫిగర్) 272. మొత్తం 543 మంది సభ్యులలోకింపలో ఈ సంఖ్య సాధించిన పార్టీ లేదా కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగల్గుతుంది. కానీ వరుసగా రెండు పర్యాయాలు అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ మ్యాజిక్ ఫిగర్ కంటే దాదాపు మరో 100 స్థానాలు అధికంగా సాధించాలని టార్గెట్ పెట్టుకుంది. ఆ పార్టీ సారథ్యంలోని నేషనల్ డెమొక్రటిక్ అలయన్స్ సాధించాల్సిన సీట్ల సంఖ్యను కూడా 400 + (ప్లస్)గా నిర్దేశించుకుంది.

మొదటి పర్యాయం (2014) బీజేపీ సొంతంగానే మ్యాజిక్ ఫిగర్ కంటే 10 సీట్లు అదనంగా గెలుపొందగా 2019లో సొంతంగానే 303 సీట్లు సాధించి పురోగతిని ప్రదర్శించింది. ఆ వెంటనే "ఆర్టికల్ 370" రద్దు వంటి విప్లవాత్మక నిర్ణయం తీసుకున్న కమలదళం, 2024లో "టార్గెట్ 370" అంటూ ముందుకెళ్లింది. ఢిల్లీని గెలవాలంటే దేశంలోనే అత్యధిక పార్లమెంట్ స్థానాలున్న ఉత్తర్‌ప్రదేశ్ (80)తో పాటు దాన్ని ఆనుకున్న రాష్ట్రాల్లో మెజారిటీ స్కోర్ చేస్తే చాలు. ఈ విషయంలో బీజేపీకి ఎలాంటి అనుమానం కూడా లేదు. యూపీలో శాంతిభద్రతలను అదుపులోకి తీసుకురావడం, శరవేగంగా అభివృద్ధితోపాటు అయోధ్య రామమందిరం వంటి మత పరమైన భావోద్వేగపు అంశాలు ఆ పార్టీకి అనుకూలంగా ఉన్నాయి.

ఇక హిందీ హార్ట్ ల్యాండ్‌గా పిలిచే హిందీ మాట్లాడే రాష్ట్రాల్లో జార్ఖండ్, ఢిల్లీ మినహా మిగతా అన్ని రాష్ట్రాల్లో బీజేపీయే అధికారంలో ఉండడం కూడా కలిసొచ్చే అంశమే. కానీ "టార్గెట్ 370ని అందుకోడానికి ఈ రాష్ట్రాల్లో సాధించే మెజారిటీ సరిపోదు. అది సాధించాలంటే యూపీ తర్వాత అత్యధిక స్థానాలు (48) కలిగిన మహారాష్ట్ర అత్యంత కీలకంగా మారింది. గత ఎన్నికల్లో మిత్రపక్షం శివసేనతో కలిసి పోటీ చేసి 48లో 41 సీట్లను కైవసం చేసుకుంది. ఆ తర్వాత మారిన పరిణామాలు పరిస్థితుల నేపథ్యంలో ఈసారి ఎంత స్కోర్ చేస్తుందన్నది ఆసక్తికరంగా మారింది.

రెండేళ్లుగా 'అపరేషన్ మహారాష్ట్ర'

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత శివసేన పాత్ర ధర్మం ప్రకారం బీజేపీతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయకుండా తన రాజకీయ ప్రత్యర్థులు కాంగ్రెస్, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీతో చేతులు కలిపి 'మహా ఎకాస్ అఘాడీ' కూటమి కట్టి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈ పరిణామంతో ఖంగుతిన్న కమల దళపతులు తమ 'అపరేషన్ మహారాష్ట్ర' మొదలు పెట్టారు. పార్లమెంట్ సీట్ల పరంగా 2వ అతిపెద్ద రాష్ట్రమైన మహారాష్ట్రలో పట్టు కోల్పోతే ప్రమాదమేనని భావించారు. శివసేనలో ఏకనాథ్ షిండేతో తిరుగుబాటు చేయించి పార్టీని నిట్టనిలువుగా చీల్చి పడేశారు. ఆ చీలిక పార్టీతో కలిసి రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. వ్యవస్థాపక కుటుంబానికి చెందిన ఉద్ధవ్‌థాక్రే చేతిలో ఒక వర్గం ఉండగా, ఏకనాథ్ షిండే చేతిలోని వర్గం బీజేపీతో కలిసింది.

అయితే ఈ చీలిక వర్గాల అసలు బలం ఎంతన్నది ఎన్నికల్లో పోటీ చేస్తే తప్ప తెలియదు. ఈ పరిస్థితుల్లో బీజేపీతో శివసేన చీలిక వర్గం మాత్రమే ఉంటే 'మహా ఎకాస్ అఘాడీ'ని ఢీకొట్టడం అంత సులభం కాదని లెక్కలు వేసుకున్నారు. ఈసారి ఎన్డీఏపై గురిపెట్టారు. ఆ పార్టీ అధినేత శరద్ పవార్ సమీప బంధువు అజిత్ పవార్‌ను అడ్డంగా మలిచి రెండు ముక్కలు చేశారు. బీజేపీ ఉన్న ఈ రెండు చీలిక వర్గాలే అసలైన పార్టీలంటూ కేంద్ర ఎన్నికల సంఘం గుర్తించడం, ప్రజల్లోకి బాగా లోతుగా వెళ్లిపోయిన ఎన్నికల గుర్తులను కూడా ఈ చీలిక వర్గాలకే కేటాయించడం కమలనాథులకు కొంత సానుకూలాంశాలు గా మారాయి. అయినా సరే.. (మిగతా 2లో)

ఏపీలో ఎన్నికల కమిషన్ ముమ్మర ఏర్పాట్లు-ఈసీకి భారీగా ఫిర్యాదులు

ఆంధ్రప్రదేశ్‌లో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ఎన్నికల కమిషన్ అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్రంలో లోక్ సభతో పాటు అసెంబ్లీకి కూడా ఎన్నికలు జరుగుతూ ఉండటంతో పగడ్బందీగా ఎన్నికల నిర్వహణకు సిద్ధమవుతున్నారు. ఎన్నికల కోడ్ అమల్లో వచ్చిన నాటి నుంచి ప్రత్యేక బృందాలతో ఎక్కడ ఎలాంటి గొడవలు, హింసాత్మక ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఎక్కడైనా హింసాత్మక ఘటనలు జరిగితే వాటిపై రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా తక్షణమే చర్యలు చేపడుతున్నారు. ఎన్నికలకు సమయం దగ్గర పడుతుండటంతో జిల్లాల వారీగా కూడా చేస్తున్న ఏర్పాట్లపై ఇప్పటికే క్షేత్రస్థాయి పర్యటన కూడా చేస్తున్నారు. ఎన్నికల్లో శాంతిభద్రత సమస్య తలెత్తకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు (మిగతా 2లో)

ఎన్ఎల్‌సిఐఎల్ థర్మల్ యూనిట్లు

న్యూఢిల్లీ, (విశాఖ సమాచారమ్): తమిళనాడులోని నైవేలిలోని ఎన్ఎల్‌సిఐఎల్ థర్మల్ యూనిట్లు, ఎన్ఎలటిపిఎస్ (2×500 ఎండబ్ల్యూ) మరియు టిపిఎస్-I విస్తరణ (2×210 ఎండబ్ల్యూ) మరియు రాజస్థాన్‌లోని బార్సింగ్‌సర్ టిపిఎస్ (2×125 ఎండబ్ల్యూ) దేశంలోని అన్ని ఆపరేటింగ్ లిగ్నైట్ పవర్ స్టేషన్లలో అన్ని టాప్ 3 స్థానాలను పొందాయి. ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్ (పిఎల్ఎఫ్)పై సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ (సిఈఏ) నివేదికను విడుదల చేసింది.

సిఈఏ ప్రకారం, సెప్టెంబర్-2023 మినహా 2023-24 ఆర్థిక సంవత్సరంలో అన్ని నెలల పాటు క్యుములేటివ్ పిఎల్ఎఫ్ కోసం అన్ని లిగ్నైట్ ఫైర్డ్ జెనరేటింగ్ స్టేషన్లలో నెయ్‌వేలిలోని ఎన్ఎలటిపిఎస్ దేశంలోనే మొదటి స్థానాన్ని పొందింది.

ఆల్ ఇండియా సెంట్రల్ సెక్టార్ థర్మల్ పవర్ స్టేషన్‌లలో, మార్చి 2024 నెలలో, ఎన్ఎలటిపిఎస్ 98.21 పిఎల్ఎఫ్‌తో 2వ స్థానంలో మరియు టిపిఎస్-I విస్తరణ 97.92% పిఎల్ఎఫ్‌తో 3వ స్థానంలో నిలిచింది.

ఎన్ఎల్‌సిఐఎల్ యొక్క వ్యూహాత్మక మరియు దృఢమైన ఓ&ఎం పద్ధతులు ఈ మైలురాళ్లను సాధించడానికి మరియు అరు అద్భుతమైన దశాబ్దాలకు పైగా దేశం యొక్క ఇంధన డిమాండ్‌లను అందించడానికి కీలక కారకాలు.

పదో తరగతి పరీక్షల ఫలితాల విడుదల తేదీ

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పదోతరగతి పరీక్షల ఫలితాల విడుదలకు విద్యాశాఖ ఏర్పాట్లు చేస్తోంది. 2023-24 విద్యాసంవత్సరానికి సంబంధించి మార్చి 18 నుంచి 30 వరకు పరీక్షలు నిర్వహించిన సంగతి తెలిసిందే. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 6,30,633 మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరయ్యారు. ఇప్పటికే జవాబుపత్రాల మూల్యాంకనం కూడా ప్రారంభమైంది. ఏప్రిల్ 8వ తేదీతో మూల్యాంకన ప్రక్రియ పూర్తవనుంది. అనంతరం రీవెరిఫికేషన్ చేసి, మార్కులను ఆన్‌లైన్‌లో నమోదు చేసి, ఫలితాలను ఏప్రిల్ నాలుగో వారంలో లేదంటే మే మొదటి వారంలో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. మొత్తానికి సార్వత్రిక ఎన్నికల ముందే పదో తరగతి ఫలితాలు విడుదలయ్యే అవకాశం ఉంది.

అటు తెలంగాణలోనూ ఏప్రిల్ 2వ తేదీతో పదో తరగతి పరీక్షలు ముగిశాయి. పరీక్షలు పూర్తైన మరుసటి రోజు నుంచే అంటే ఏప్రిల్ 3వ తేదీ నుంచి మూల్యాంకన ప్రక్రియ కూడా ప్రారంభమైంది. ఏప్రిల్ రెండో వారంలోగా మూల్యాంకన ప్రక్రియ పూర్తి చేయనున్నారు. అనంతరం ఫలితాల ప్రాసెసింగ్ వేగవంతం చేసి మే మొదటి వారం నాటికి టెన్త్ ఫలితాలను (మిగతా 2లో)

తొలి తెలుగు న్యూస్ రీడర్ శాంతి స్వరూప్ కన్నుమూత



హైదరాబాద్: తొలి తెలుగు న్యూస్ రీడర్ శాంతి స్వరూప్ (74) కన్నుమూశారు. రెండు రోజుల క్రితం గుండెపోటుతో నగరంలోని యశోదా ఆస్పత్రిలో చేరారు. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం తుదిశ్వాస విడిచారు. తెలుగులో తొలిసారి వార్తలు చదివిన ఆయన చెరగని ముద్రవేశారు. పడేల్లపాటు టెలిప్రాంప్టర్ లేకుండా పేపర్ చూసి చెప్పేవారు. 1983 నవంబర్ 14 నుంచి దూరదర్శన్‌లో వార్తలు చదవడం ప్రారంభించారు. తెలుగు ప్రజలకు పరిచయం అక్కర్లేని పేరు ఆయనది. 2011లో పదవీ విరమణ చేసేవరకు దూరదర్శన్‌లో పనిచేశారు. లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు అందుకున్నారు. శాంతిస్వరూప్‌కు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

వైఎస్సార్ ఉంటే అలాంటివి సహించేవారా?: సునీత

కాకినాయన: వైఎస్ షర్మిలను ఎంపీ చేయాలని తన తండ్రి వైఎస్ వివేకానందరెడ్డి ఎంతగానో తాపత్రయపడ్డారని ఆయన కుమార్తె సునీత అన్నారు. రాజకీయాల కోసమే తన తండ్రిని క్రూరంగా హత్య చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. హత్య చేయించిన వాళ్లే మళ్లీ ఎంపీ బరిలో ఉన్నారని మండిపడ్డారు. కడపలో తన తండ్రిని చంపిన వాళ్లకు, షర్మిలకు మధ్య పోటీ జరుగుతోందన్నారు. శుక్రవారం వైఎస్సార్ జిల్లా కాకినాయన మండలం పరికుంట్లలో వీసీసీ అధ్యక్షురాలు షర్మిల చేపట్టిన బస్సు యాత్రలో సునీత మాట్లాడుతూ 'వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉండే దీన్ని సహించేవారా? పదవుల కోసం తమ్ముణ్ని చంపితే చూసి తట్టుకొనేవారా? కడప ఎంపీగా షర్మిలను దీవించి అవినాశ్ రెడ్డిని ఓడించాలని' అని ప్రజలకు పిలుపునిచ్చారు.

ఆ మాట నేను చెప్పాకే పెన్షన్లు ఇస్తున్నారు : చంద్రబాబు

తూర్పుగోదావరి: పింఛన్ల విషయంలో ప్రభుత్వం ప్రజల ప్రాణాలు తీస్తోందని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు విమర్శలు గుప్పించారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ ప్రజలను వైకాపా తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందన్నారు. తండ్రి చనిపోయినప్పుడు, బాబాయ్ చనిపోయినప్పుడు రాజకీయ లబ్ధి పొందారన్నారు. వాలంటీర్లను చంపేసి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. వైసీపీ స్వార్థ ప్రయోజనాల కోసం పింఛన్లకు ఇవ్వాల్సిన రూ.13 వేల కోట్లను దారి మళ్ళించారని ఆరోపించారు. మార్చి 30న ఎన్నికల కమిషన్ పింఛన్ల విషయంలో ఆదేశాలు ఇచ్చిందని తెలిపారు. వాలంటీర్లను రాజీనామా చేయాలని వైసీపీ నేతలు ఒత్తిడి చేస్తున్నారని, వాలంటీర్లపై అక్రమ కేసులు పెట్టి వారి జీవితాలను నాశనం చేస్తున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వం కావాలని పింఛన్ విషయంలో (మిగతా 2లో)

7న విశాఖ కళాకారుల ఉగాది వేడుకలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ కళాకారుల సంక్షేమ సేవా సేవా సంఘం సంఘం అధ్వర్యంలో ఈనెల ఏడవ తేదిన ఉగాది ఉత్సవాలను నిర్వహిస్తున్నట్టు సిని నిర్మాణం, ఉపకార్ స్వచ్ఛంద సేవాసంస్థ అధినేత డాక్టర్ కంచర్ల అచ్యుత రావు పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం వి.జె.ఎఫ్. ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశాఖ నుంచి జాతీయ, అంతర్జాతీయ స్థాయి వేదికలపై ప్రతిభ కనబరుస్తున్న కళాకారులను గుర్తించి గౌరవించడం గర్వించదగ్గ విషయమన్నారు. సంస్థ అధ్యక్షుడు జనార్ధన్ మాట్లాడుతూ డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞాన కేంద్రంలో ఈ నెల 20న ఏర్పాటు చేసిన జబర్దస్త్ అర్జున్ రాపేటి అప్పారావు, ఎ.యు. ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థిని జాతీయ నృత్యకళాకారిణి గోక

జాతీయ, అంతర్జాతీయ కళాకారులకు 'ప్రతిభా పురస్కారాలు'

డింపుల్ (స్కూల్ ఆఫ్ థియే టర్ ఆర్ట్స్), ప్రముఖ కుచిపుడి నృత్య దర్శకుడు టి. సందీప్, పల్సర్ బైక్ ఝాన్సి, సిని కొరియో గ్రాఫర్ సిహెచ్. రమేష్ మాస్టర్, పౌరాణిక యక్ష గోపాలరావు, హరికథ కళాకారులు నారాయణ భాగవతార్, ప్రముఖ సినీ గాయకులు ఇతేషసాయి, రమేష్ పట్నాయక్, నాటకరంగ ప్రముఖులు పి. పి. శివప్రసాద్, ఎస్. డేవిడ్ రాజా(నంది, గ్రఫీ) (మిగతా 2లో)

(మొదటి పేజీ తరువాయిలు)

బీజేపీ లక్ష్యం నెరవేరాలంటే మహారాష్ట్ర కీలకం

బీజేపీ నాయకత్వం ఈ చీలిక కూటమిపై పూర్తి భరోసాను పెట్టలేకపోతోంది. ఎందుకంటే థాక్రే లేని శివసేన, శరద్ పవార్ లేని ఎన్సీపీల బలంతో గతంలో సాధించిన సంఖ్యనైనా సాధించగలమా అన్న సందేహం అగ్రనాయకత్వంలో నెలకొంది. ప్రాంతీయ పార్టీల్లో వ్యవస్థాపక కుటుంబాలదే ఆధిపత్యం. వారిని కాదని చీలిపోయిన పార్టీలకు పెద్దగా బలం ఉండదు. ఇదే బీజేపీని ఆందోళనకు గురిచేస్తోంది.

తలనొప్పిగా మారిన సీట్ల సర్దుబాటు

ఇదిలా ఉంటే, ఆ చీలిక పార్టీలతో పొత్తులు, సీట్ల సర్దుబాటు కూడా కమలదళానికి ఓ తలనొప్పిగా మారింది. ఏప్రిల్ 19న జరగనున్న మొదటి విడత పోలింగ్ తేదీ సమీపిస్తున్నప్పటికీ ఇంకా కొన్ని సీట్ల విషయంలో ఏకాభిప్రాయం కుదరలేదు. ఫలితంగా మొత్తం 48 సీట్లలో మూడు పార్టీలు కలిసి ఇంకా 15 స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేయలేకపోయాయి. ప్రత్యర్థి కాంగ్రెస్ సహా విపక్ష కూటమి కంటే ముందే, ఇంకా చెప్పాలంటే కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేయకముందే దాదాపు 200 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన బీజేపీకి మహారాష్ట్రలో పరిస్థితి మాత్రం ఒక అడుగు ముందుకు, రెండడుగులు వెనక్కి అన్నట్టుగా తయారైంది.

కొలిక్కిరాని సీట్లలో థానే, ఉస్మానాబాద్, నాసిక్, సతారా, ముంబై సౌత్, రత్నగిరి-సింధుదుర్గ్, పాలగఢ్ వంటివి ఉన్నాయి. ఉదాహరణకు సతారా నియోజకవర్గాన్ని బీజేపీ తన రాజ్యసభ సభ్యుడైన ఛత్రపతి శివాజీ వంశస్తుడు ఉదయన్‌రాజే భోసలేకు కేటాయిస్తామని హామీ ఇవ్వగా, ఆ స్థానం తమకే కావాలని ఎన్సీపీ (అజిత్ పవార్ వర్గం) గట్టిగా పట్టుబట్టింది. అనేక చర్చోపచర్చల అనంతరం ఎన్సీపీ తరఫున భోసలేనే అభ్యర్థిగా దించుతామని అజిత్ పవార్ మధ్యేమార్గంగా పరిష్కారాన్ని సూచిస్తే, ఆ అభ్యర్థి అందుకు నిరాకరించారు. తాను పోటీ చేస్తే బీజేపీ టికెట్ మీదనే చేస్తానని భీష్మించుకుని కూర్చున్నారు. దీంతో సతారాకు బదులుగా నాసిక్ స్థానాన్ని ఎన్సీపీకి ఇస్తామని బీజేపీ ప్రతిపాదించింది. అయితే నాసిక్ సిట్టింగ్ ఎంపీ (శివసేన) దీనిపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో ఈ అంశం ఇంకా అపరిష్కృతంగానే ఉంది.

మరోవైపు ముఖ్యంత్రి ఏకనాథ్ షిండే సొంత ఇలాఖా థానే విషయంలో బీజేపీ-శివసేన మధ్య ఏకాభిప్రాయం కుదరలేదు. ఆ స్థానాన్ని తన సన్నిహితుడు రవి పాతకేకు ఇస్తానని ఏకనాథ్ షిండే హామీ ఇవ్వగా, అక్కడ తమకు బలమైన క్యాడర్ బేస్ ఉందని బీజేపీ చెబుతోంది. సింధుదుర్గ్-రత్నగిరి నుంచి బీజేపీ కేంద్ర మంత్రి నారాయణ్ రాణేను బరిలోకి దించాలని చూస్తుండే సీఎం షిండే మాత్రం తన పార్టీకి చెందిన నేతకు ఇచ్చుకోవాలని చూస్తున్నారు. ఈ తరహాలో కూటమిలో సీట్ల సర్దుబాటు విషయంలో తలా ఒక దారి అన్న పరిస్థితి నెలకొంది. వీటిని ఎంత త్వరగా పరిష్కరించుకుని క్షేత్రస్థాయిలోకి దిగితే.. ఈ కూటమికి అంత ఎక్కువ అవకాశాలుంటాయి.

విపక్ష కూటమిలోనూ లుకలుకలే

బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి పార్టీల మధ్యనే కాదు, జాతీయ స్థాయిలో కాంగ్రెస్ సారథ్యంలో ఉన్న విపక్ష కూటమిలో భాగంగా మహారాష్ట్రలో ఉన్న 'మహా వికాస్ అఘాడీ'లో కూడా లుకలుకలు నెలకొన్నాయి. చాలా సీట్ల విషయంలో కాంగ్రెస్, శివసేన (ఉద్ధవ్ థాక్రే వర్గం), ఎన్సీపీ (శరద్ పవార్ వర్గం) మధ్య ఏకాభిప్రాయం కుదరలేదు. ఎన్డీఏను ఢీకొట్టే క్రమంలో ప్రకాశ్ అంబేద్కర్‌కు చెందిన 'వంచిత్ బహుజన్ అఘాడీ' (VBA)ని కలుపుకుందాం అనుకున్న ప్రయత్నాలు పైతం ముందుకు సాగడం లేదు. తమకు సీట్లు కేటాయించడంలో అలసత్వం, నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారంటూ ప్రకాశ్ అంబేద్కర్ మిత్రపక్షాలపై విరుచుకుపడ్డం కూడా గమనార్హం.

ఈ పాత్ర సఫలమైతే వీబీఏ చేతిలోని దళిత ఓటుబ్యాంకు కాస్సా నియోజకవర్గాల్లో గెలుపోటములను నిర్ణయించే శక్తిగా మారుతుంది. ఎన్నికల తేదీలు సమీపిస్తున్న వేళ ఇరు పక్షాలు హోరాహోరీగా తలపడుతున్నప్పటికీ మిత్రపక్షాలతో సమోద్య కుదరకపోవడమే రెండు వైపులా అందోళన కల్గిస్తోంది. బీజేపీ నిర్దేశించుకున్న 'టార్గెట్ 370' చేరుకోవాలంటే వీలైనంత త్వరగా కూటమి పొత్తులు, సీట్ల సర్దుబాటు ప్రక్రియను కొలిక్కి తీసుకురావాల్సిన అవసరం కనిపిస్తోంది.

ఏపీలో ఎన్నికల కమిషన్ ముమ్మర ఏర్పాట్లు - ఈసీకి భారీగా ఫిర్యాదులు

తీసుకుంటున్నారు.

సమస్యాత్మక ప్రాంతాల్లో భద్రతపై కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు ఇప్పటికే రాష్ట్ర అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల సరిహద్దుల వద్ద చెక్ పోస్టుల ఏర్పాటుతోపాటు ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్ట్?లు ఏర్పాటు చేశారు. అంతఃరాష్ట్ర సరిహద్దుల వద్ద కూడా తనిఖీలు మమ్మురం చేశారు. సరిహద్దు రాష్ట్రాల పోలీసు ఉన్నతాధికారులతో ఆంధ్రప్రదేశ్ పోలీసు ఉన్నతాధికారులు ఇప్పటికే సమావేశాలు ఏర్పాటు చేశారు. కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాత అక్రమంగా తరలిస్తున్న నగదు, మద్యం, డ్రగ్స్, బంగారాన్ని సీజ్ చేస్తున్నారు. ఇక రాష్ట్రంలో వివిధ కారణాల చేత ఆయుధాలు లైసెన్సులు తీసుకున్న వారి వద్ద నుంచి గన్‌లు, ఇతర ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 8,681 లైసెన్స్ ఆయుధాలు స్వాధీనం చేసుకున్నట్లు ఎన్నికల కమిషన్ ప్రకటించింది. మరో 17 ఆయుధాలను స్వాధీనం చేసుకోవాల్సి ఉంది.

పోలీసుల తనిఖీల్లో బయటపడుతున్న నగదు

ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాత అంతరాష్ట్ర సరిహద్దుల వద్ద 150 చెక్ పోస్టులు ఏర్పాటు చేశారు. రాష్ట్రం లోపల 148 చెక్ పోస్టులను ఏర్పాటు చేసి తనిఖీలు చేస్తున్నారు. ఈనెల 5వ తేదీ వరకు ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్తులపై ఉన్న బ్యానర్లు, పోస్టర్లు, వాల్ పెయింటింగులు తొలగించారు. ఎన్నికలకు సంబంధించి జరిగిన హింసలో ఒకరు మరణించగా, 31 మంది గాయపడినట్లు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి మీనా వెల్లడించారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన వారిపై 247 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. సి -విజిల్ యాప్ ద్వారా భారీగా ఫిర్యాదులు వస్తున్నాయి. వచ్చిన ఫిర్యాదులను త్వరితగతన పరిష్కరిస్తూ పెండింగ్ లేకుండా చూస్తున్నారు. ఇప్పటి వరకు సి విజిల్ యాప్ ద్వారా 7838 ఫిర్యాదులు అందాయి. పోలీసుల తనిఖీల్లో అక్రమంగా తరలిస్తున్న రూ. 17 కోట్ల 85 లక్షల నగదు సీజ్ చేశారు. 882 లీటర్ల లిక్కర్ స్వాధీనం చేసుకున్నారు. 163 గ్రాముల డ్రగ్స్,1236 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. అక్రమంగా పట్టుబడిన వాటికి సంబంధించి 4337 ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరిస్తున్నారు.

పదో తరగతి పరీక్షల ఫలితాల విడుదల తేదీ ఇదే

ప్రకటించాలని విద్యాశాఖ యోచిస్తోంది. ఈ ఏడాది దాదాపు 5,08,385 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. మొత్తం 2,676 పరీక్ష కేంద్రాలలో పదో తరగతి పరీక్షలు నిర్వహించారు.

ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లో భానుడి భగభగలు ప్రారంభమవటంతో తెలుగు రాష్ట్రాల్లో పాఠశాలలకు ఒంటిపూట బడులు నిర్వహిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఏప్రిల్ 24 నుంచి, తెలంగాణలో ఏప్రిల్ 25వ తేదీ నుంచి జూన్ 11వ తేదీ వరకు వేసవి సెలవులు ప్రకటించిన సంగతి తెలిసిందే. వేసవి సెలవులు ముగిసేలోపు సార్వత్రిక ఎన్నికలతోపాటు అసెంబ్లీ ఎన్నికలు కూడా ముగించేలా ఈసీలు చర్యలు తీసుకుంటున్నారు.

7న విశాఖ కళాకారుల ఉగాది వేడుకలు

ఇంద్రజాలికుడు కె. అమర్ నాథ్, డోనాల్డ్, ఆర్కిస్ బోట్సు నాగేశ్వరరావులకు "ఉగాది విశిష్ట కళా ప్రతిభా పురస్కారాలు ప్రదానం చేస్తున్నామన్నారు. సేవా సంఘం గౌరవ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ గత ఏడేళ్ళగ సంస్థ ఉగాది వేడుకలను కళాకారుల కుటుంబ సభ్యులతో అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నమన్నారు. విశాఖ కళా ప్రతిభను పురస్కారాలు మరింత ప్రోత్సాహాన్ని అందిస్తాయి" అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారి రామేశ్వరి, ఇండియన్ ఫోక్ కొరియోగ్రాఫర్ ఆర్. నాగరాజ్ పట్నాయక్, సినీ దర్శకులు మెహర్ ప్రసాద్, కన్నం వెంకట రమణరావు, తదితరులు పాల్గొన్నారు.

ఆ మాట నేను చెప్పాకే పెన్షన్లు ఇస్తున్నారు : చంద్రబాబు

వృద్ధులను ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. సైకో ముఖ్యమంత్రి వృద్ధులను ఇబ్బందిపెడుతూ పైశాచిక ఆనందం పొందుతున్నారన్నారు. శవ రాజకీయాలు వైసీపీ డీఎన్ఏలో ఉన్నాయని విరుచుకుపడ్డారు. జూలైలో ఏప్రిల్ నుంచి మూడు నెలల పింఛన్లు ఒకేసారి ఇస్తానని నేను ప్రకటించటంతో ఇప్పుడు పింఛన్లు ఇస్తున్నారన్నారు. ~~ఏ సొంతలో ఉన్న పింఛన్లు తీసుకునే నడుపాయం~~ ఉందన్నారు. పింఛన్ల విషయంలో పేదలు ప్రాణాలు తీసిన ముఖ్యమంత్రి నైతిక బాధ్యత వహించి పదవి నుంచి వైదొలగాలని, రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల కమిషన్ కూడా జగన్‌పై చర్యలు తీసుకోవాలని చంద్రబాబు కోరారు.

నాటు సారా స్వాధీనం

చోడవరం, (విశాఖ సమాచారమ్): చోడవరంలో కోటవీధిలో నాటు వెంకట్రావు ఇంట నుంచి అక్రమంగా నిల్వ చేసిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే నిషేధించిన 21 లీటర్ల 500 మిల్లీలీటర్లు నాటు సారాను చోడవరం పోలీసులు శుక్రవారం స్వాధీన పరుచుకున్నారు. ఈ మేరకు అతనిపై చోడవరం ఎస్సై డి.శేఖరం కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరిచారు.

పంచాంగం
శనివారం 06-04-2024
శోభకృత్ నామ సంవత్సరము
ఉత్తరాయణం, శిశిర ఋతువు
ఫాల్గుణమాసం
తిథి : బ. ద్వాదశి ఉ. 07.06 త. త్రయోదశి
నక్షత్రం : శతభిషం ప. 01.28
వర్జ్యం : రా. 07.31 ల 09.01

టిడిపిలో చేరిన జీవీఎంసీ 4 వ వార్డ్ మాజీ కార్పొరేటర్ మన్యాల సోముబాబు

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ నాలుగో వార్డ్ మాజీ కార్పొరేటర్ మన్యాల సోంబాబు తన అనుచరులతో కలిసి పెద్ద ఎత్తున భీమిలి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గంటా శ్రీనివాస్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. మారికవలస గ్రామ పెద్ద ముచ్చి రామునాయుడు మరియు సాయిరాం కాలనీ నుండి గురుగుపల్లి యోగేష్ రావులు కూడా వాళ్ల అనుచరులతో తెలుగుదేశం పార్టీలో చేరుట జరిగినది. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ఐదవ వార్డ్ కార్పొరేటర్ మొల్లి హేమలత, వార్డ్ అధ్యక్షులు నాగోతి వెంకట సత్యనారాయణ, మొల్లి లక్ష్మణరావు, వాండ్రపి అప్పలరాజు, నమ్మి శ్రీనివాస్, వార్డ్ సెక్రటరీ ఈగల రవి కుమార్ పాల్గొన్నారు.

నిందలు వేసిన వారిపై పరువు నష్టం దావా

చోడవరం, (విశాఖ సమాచారమ్): చోడవరం టైల్స్ వ్యాపారి బుచ్చి బాబు షాపుపై అధికారులు జరిపిన దాడులకు తానే కారణమని చెబుతున్న, బిజెపి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్, షాపు యజమాని బుచ్చిబాబు, అతని కుమార్తెల పై పరువు నష్టం దావా వేయునున్నట్టు స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ చెప్పారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బుచ్చిబాబు అక్రమ వ్యాపారానికి సీఎం రమేష్ వంతపాడుతున్నట్టు ఉందని అందుకే తమపై నిందలు వేస్తున్నారని విమర్శించారు.

శ్వాసకోశ వ్యాధులకు ఉపశమనం

- 40 సంవత్సరాలు పైబడిన ప్రతీ ఒక్కరికి రక్తాన్ని సక్రమంగా ప్రసరించేలా చూసుకునే అవసరం ఉంది.
- మీ రక్తం నిర్ణీత వేగంతో శరీరంలోని ప్రతీ భాగానికి అందేలా చూసుకోవాలంటే మీకు వివిధ వన మూలికలతో కూడిన ప్రత్యేక ఔషధం సేవించవలసిన అవసరం ఉంది.

కార్డోరియం ప్లస్

కావల్సిన వారు సంప్రదించండి:
9393949347

మన రక్త ప్రసరణను సమతుల్యం చేయడమే కాకుండా గుండెలోని రక్త నాళములు, మెదడు యందలి రక్త నాళములు మరియు శ్వాసకోశముల యందలి నాడులను ధృఢంగా దేస్తుంది. వీటిలో ఉండే అడ్డంకులను తృటితంగా తరగదిస్తుంది. ఫలితంగా మీరు గుండెపోటు, పక్షవాతం, ఉబ్బసం వంటి వ్యాధులు రాకుండా నివారించుకోగలుగుతారు. ఇప్పటికే బాధపడుతుంటే సంపూర్ణంగా జయించగలుగుతారు.

అన్ని గ్రామాలలోను, పట్టణాలలోను ప్రైవేట్ ప్రాక్టీస్ నిర్వహించే ఆర్ఎంపీ, పీఎంపీ, డీపీఎంపీ, బీపీఎంఎస్, హోమియో, నేచురోపతి, ఆల్టర్‌నేటివ్ మెడిసిన్, బీపీటీ అర్హతలు కలిగిన వైద్యులు, సాంప్రదాయ మూలికావైద్యం చేయువారు డీలర్‌షిప్ కొరకు సంప్రదించండి. స్వయం ఉపాధి పథకం కింద అలకనందా ఉత్పత్తులు విక్రయించగోరువారు కూడా సంప్రదించండి.

90 రోజుల కోర్సు కేవలం రూ. 2700/- మాత్రమే.
మీరు వాడండి- మిగిలిన వారిచే కూడా వాడించండి.
అందరూ ఆరోగ్యంగా ఉండండి.

జనహిత ట్రస్ట్(రి)
9-3-16, పిఠాపురం కోలని,
విశాఖపట్నం- 530003
ఫోన్: 8247526179
Compli

విశాఖ సమాచారమ్

శనివారం 06-04-2024

అంతర్యామి

మనిషి ఎప్పుడూ శుభాన్ని కోరుకుంటాడు. తన దైనందిన జీవితంలో ప్రతిపనిలోనూ శుభం జరగాలని, లాభం కలగాలని ఆశిస్తాడు. ఇది మానవనైజం. ఉదయం నిద్ర లేవగానే శుభోదయం అంటాడు. రాత్రి పడుకునే ముందు శుభరాత్రి అంటాడు. నిజానికి కాలంలో శుభం, అశుభం అంటూ ఏదీ ఉండదు. కాలం అనేది కంటికి కనబడని అనుక్షణ పరివర్తన. ఉదయాలు వస్తుంటాయి, పోతుంటాయి. రాత్రులు వస్తుంటాయి, పోతుంటాయి. దేనికీ నిలకడ లేదు. కాల ప్రవాహంలో శుభాలు, అశుభాలు నిత్యం జరిగేవే. వాటిని ఎవరూ ఆపలేరు. అయినప్పటికీ మనిషి ఎప్పుడూ శుభాన్నే కోరాలని సనాతన కాలం నుంచి వినిపిస్తున్న సందేశం.

పుట్టుకలు, చావులు అనేవి సృష్టిధర్మాలు. వాటిని స్తంభింపజేయడం ఎవరి తరమూ కాదు. లోకంలో పుట్టిన ప్రాణులన్నీ మరణం లేకుండా అలాగే శాశ్వతంగా ఉంటే సృష్టి ధర్మానికి విరుద్ధం అవుతుందే కానీ, అనుకూలం కాదు. పుట్టడమే తప్ప చావులు లేకుంటే ఈ భూగోళంపై నిలవడానికి కూడా చోటు దొరకదు. కృతయుగంలోని దృశ్యాలు కలియుగం దాకా ఉండవు కదా? అందుకే ఈ ప్రపంచం అశాశ్వతమని, ప్రాణుల ఉనికి క్షణభంగురమని అనేక తత్వాలు బోధిస్తున్నాయి. మనిషి పురుషుడు కానీ, స్త్రీ కానీ పుట్టినప్పుడు ఎలా ఉన్నారో జీవిత చరమదశ వరకు అలాగే ఉండరు. బాల్యం, కౌమారం, యౌవనం, వార్ధక్యం అనే వివిధ దశలలో వివిధ రూపాలలో మానవ శరీరం పరిణామం చెందుతూనే ఉంటుంది. సృష్టి అంతా పరిణామశీలం అయిందేనని శాస్త్రవేత్తలు సైతం అంగీకరిస్తారు. కాలం కూడా పరిణామశీలం. అనుక్షణం మార్పులతో అనూహ్యంగా సాగిపోతూనే ఉంటుంది. ఎండ వస్తుందనుకుంటే వాన పడుతుంది. వాన పడుతుందనుకుంటే ఎండ కాస్తుంది. ప్రకృతి పరిణామం అనూహ్యం. ఎప్పుడు వాన పడుతుందో, ఎప్పుడు ప్రాణం పోతుందో ముందుగా ఎవరు చెప్పగలరు?

మనిషి ఆశాజీవి. తన కళ్లెదుట విషమ పరిస్థితులు కనబడుతున్నా, అవన్నీ శాశ్వతంగా ఉండవని, మళ్ళీ మంచిరోజులు వస్తాయనీ ఆశిస్తుంటాడు. ఈ ఆశ ఒక్కటే మనిషిని బతికిస్తుంది. మనిషి- కటిక చీకటిలో కాంతిపుంజం కోసం వెదకాలి. అగాధలోయలో పడినా ప్రయత్నించి, నేలపైకి చేరుకోవాలి. ప్రాణాపాయ స్థితిలోనూ ధైర్యకవచాన్ని వీడరాదు, అడవిలో సంచరించే జింకపిల్ల, పులి కనబడగానే పరుగులు తీస్తుంది. తన ప్రాణాలను రక్షించుకోవడం కోసం అది రాళ్లలో, రప్పలలో, ముళ్లకంచెల్లో, మంటల్లో నుంచి సైతం దూకి పరుగులు తీస్తుంది. ఈ గుణం మనిషికి అవసరం. విషమ పరిస్థితుల్లోనూ అనుకూలభావాలు మనిషిని రక్షిస్తాయి.

వేదంలో కూడా 'మంగళకరమైన మాటలనే నిరంతరం వింటూ ఉండాలి. మంగళకరమైన దృశ్యాలనే చూడాలి, స్థిరసంకల్పంతో మంచినే కోరుకోవాలి' అని చెప్పే మంత్రాలు వినిపిస్తాయి. సీతాన్వేషణకై లంకానగరానికి వెళ్ళిన మారుతి, అక్కడ ఎంత వెదికినా సీత జాడ కనబడకపోగా, ఒక్క క్షణం నిరాశకు లోనవుతాడు. సీతాదేవి జాడను తెలుసుకోకుండా, తిరిగి వెళ్ళి రామచంద్రుడికి తన ముఖం ఎలా చూపాలని ఆవేదన చెందుతాడు. ఇక తనకు ఆత్మహత్య ఒక్కటే శరణ్యమని భావిస్తాడు. కొంతసేపటికి, తానే తేరుకొని, 'నేను మరణిస్తే రాముడికి ఎన్నో ఆపదలు సంభవిస్తాయి. బలవన్మరణం ఎన్నో దోషాలకు నెలవు. బతికి ఉంటే ఏదైనా సాధించగలను' అనుకొని, తన ఆత్మహత్యా యత్నాన్ని విరమించుకొని, ఉత్సాహంతో ముందుకు సాగి, చివరికి అశోకవనంలో సీత జాడను కనుగొంటాడు. ప్రతి మనిషీ ఆంజనేయుడిలా ఆలోచించాలి. చావు సమస్యకు పరిష్కారం కాదని తెలుసుకోవాలి. ఆత్మశక్తితో ముందుకు నడవాలి!

డైట్ కళాశాల ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల డైట్ కళాశాల ప్రాంగణంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు డైట్ ఎన్.ఎస్.ఎస్ యూనిట్ విద్యార్థినీ విద్యార్థుల ఆధ్వర్యంలో ఘనంగా చైర్మన్ దాడి రత్నాకర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎ. వైకుంఠ రావు పాల్గొన్నారు. బాబు జగ్జీవన్ రామ్ జీవిత చరిత్ర ఎంత స్ఫూర్తిదాయకం అని, విద్యార్థిని విద్యార్థులకు ఆయన నియమాలను ప్రసంగిస్తూ, అయన ఒక భారత స్వాతంత్ర్య ఉద్యమకారుడు అని, బీహార్‌లో రాజకీయ నాయకుడు అని పేర్కొన్నారు. అతను అడుగులు విడిచిన నేల పై మనం జీవిస్తున్నందుకు గర్వపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డైట్ ఎన్.ఎస్.ఎస్ యూనిట్ కార్యక్రమ అధికారి బి. సుధీర్ కుమార్, డైట్ ఎన్.ఎస్.ఎస్ యూనిట్ ప్యాకల్టీ కోఆర్డినేటర్ కె. మోహన్ రావు, డైట్ ఎన్.ఎస్.ఎస్ యూనిట్ 30 మంది వాలంటీర్లు పాల్గొన్నారు.

సమతావాది బాబూ జగజీవన్ రామ్ చిరస్మరణీయులు

లఅనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్వాతంత్ర్య సమరయోధుడు సమతా వాది బాబు జగజీవన్ రామ్ దేశం గర్వించదగ్గ వ్యక్తి అని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి తెలిపారు. శుక్రవారం జగజీవన్ రామ్ 117 వ జయంతి సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ ఉప ప్రధాని స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త జగజీవన్ రామ్ చిత్రపటానికి జ్యోతి వెలిగించి పూలమాల వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆయన 1908 ఏప్రిల్ 5 తేదీన బీహార్ లోని భోజపురి జిల్లా చంద్వా లో జన్మించారని తెలిపారు. భారత పార్లమెంటులో నలభై ఏళ్ళపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉపప్రధానిగా దేశానికి సేవలు అందించారన్నారు. 1935లో అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో కీలక పాత్ర పోషించారని 1937లో బీహార్ శాసనసభకు ఎన్నికయ్యారని తెలిపారు. గ్రామీణ కార్మిక ఉద్యమాన్ని నిర్వహించారనీ,1946లో జవహర్ లాల్ నెహ్రూ తాత్కాలిక ప్రభుత్వంలో అతి పిన్న వయస్కుడైన మంత్రిగా బాధ్యతలు చేపట్టారన్నారు. భారతదేశపు మొదటి క్యాబినెట్ లో కార్మిక మంత్రి, భారత రాజ్యాంగ పరిషత్ సభ్యుడు. నలభై సంవత్సరాలకు పైగా వివిధ శాఖల క్యాబినెట్ మంత్రిగా పనిచేశారనీ.1971 ఇండో పాక్ యుద్ధం సమయంలో భారత రక్షణ మంత్రిగా ఉన్నారని, వ్యవసాయ మంత్రిగా హరిత విప్లవంతో వ్యవసాయాన్ని అభివృద్ధిచేయడం1974 కరువులో దేశ ఆహార సంక్షోభాన్ని జయించడం లో ఆయన ప్రముఖ పాత్ర పోషించారని చెప్పారు. తరువాత జనతా పార్టీ కూటమిలో భారత ఉప ప్రధానమంత్రిగా పనిచేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి బి.దయానిధి, సాంఘిక సంక్షేమ శాఖ ఏడి అజయ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా భారత అమూల్య రత్న బాబూ జగ్జీవన్ రామ్ - 117వ జయంతి వేడుకలు

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): బాబుజగా ప్రసిద్ధి చెందిన జగ్జీవన్ రామ్ అంటరాని వారి శ్రేయస్సు కోసం తన జీవితాన్ని అంకితం చేసిన దళిత చిహ్నం అని గుర్తు చేశారు స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు. శుక్రవారం ఆయన 117వ జయంతిని పురస్కరించుకుని పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో గల ప్రధాన రహదారిపై గల జగ్జీవన్ రామ్ విగ్రహానికి ప్రజా ప్రతినిధులు, దళిత సంఘాల నాయకులు, ఉద్యోగులలో కలిసి ఘనంగా నివాళులు అర్పించి జోహార్లు అర్పించారు. స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒక సామాన్య రైతు కుటుంబంలో 1908 ఏప్రిల్ 5న బాబూ జగ్జీవన్ రామ్ పుట్టారు అని ఆయన తండ్రి శోభీరామ్, తల్లి వసంతిదేవి కాగా, బీహార్‌లోని షాహాబాద్ (ఇప్పుడు భోజ్‌పూర్) జిల్లాలోని చంద్వా అనే చిన్న గ్రామంలో ఆయన జన్మించారు అన్నారు. ఆయన వలసవాదం, సామ్రాజ్య వాదాలకు వ్యతిరేకంగా భారతదేశంలో జరిగిన స్వాతంత్ర్యోద్యమంకు నిర్మూలన కోసం జరిగిన సామాజిక సంస్కరణోద్యమాలు కన్న ముద్దుబిడ్డ డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్, భారతదేశ స్వరాజ్య ఉద్యమంతో, తదనంతరం జరిగిన దేశ పునర్నిర్మాణంతో ముడిపడిన జగ్జీవన్‌రామ్ జీవితం రాజకీయ, సామాజిక, చారిత్రిక ప్రాధాన్యత కలిగి ఉంది అన్నారు. జగ్జీవన్‌రామ్‌ని స్మరించుకోవడం అంటే భారతదేశ స్వాతంత్ర్యం, సామాజికోద్యమాల ప్రాంగణాన జరిగిన, ఉప్పొంగిన సమరోజ్వల సమున్నత ఘట్టాలను గుర్తు చేసుకోవడమే అని ఎమ్మెల్యే తెలిపారు.

ఆతను 1936-1986 మధ్య 50 సంవత్సరాల పాటు నిరంతరాయంగా పార్లమెంటు సభ్యుడిగా ప్రపంచ రికార్డు సాధించారు అని, అత్యంత గౌరవనీయమైన దళిత నాయకులలో ఒకరైన అతను 1971 భారత-పాకిస్తాన్ యుద్ధంలో భారత రక్షణ మంత్రిగా పనిచేశారు అని గుర్తు చేశారు.జగ్జీవన్‌రామ్ మహోన్నత నాయకత్వం, వ్యక్తిత్వం, సేవలు భారతదేశ ప్రజాస్వామిక వ్యవస్థకు, సంస్థలకు మహాబలాన్ని చేకూర్చిపెట్టాయి అని, భారత రిపబ్లిక్ తొలి లోక్‌సభ (1952)లో ప్రవేశించిన జగ్జీవన్‌రామ్ వరుసగా ఎనిమిదిసార్లు గెలిచారు, ముప్పైమూడు సంవత్సరాలు కేంద్రమంత్రిగా, దేశ ఉప ప్రధానిగా దేశంలో ప్రజారాజ్య నిర్మాణానికి నిరంతరం కృషి సాగించి మొదటి శ్రేష్ఠ పార్లమెంటేరియన్‌గా నిలిచారు అని గుర్తు చేస్తూ ఆయన సేవలను కొనియాడారు.ముప్పై మూడేళ్ళకు పైగా కేంద్ర కేబినెట్ మంత్రిగా, దేశ ఉప ప్రధాన మంత్రిగానూ డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ తీసుకున్న అసంఖ్యాక నిర్ణయాలు, ఆయన నాయకత్వాన చేసిన అనేక ముఖ్యమైన మౌలికమైన చట్టాలు దేశ సామాజిక పరివర్తనలో, అమలు జరిగిన సామాజిక న్యాయంలో ప్రస్ఫుటంగా ప్రతిఫలిస్తున్నాయి అన్నారు. దేశంలోని పేదవర్గాలు, క్రామిక ప్రజలు, సగటు మనుషులు, వెనుకబడిన వర్గాలు, ముఖ్యంగా షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, వారి హక్కులు, అభివృద్ధికోసం జగ్జీవన్‌రామ్ తీవ్రంగా కృషి చేశారు అని నేటికీ అయన్ని స్మార్తిదాయకంగా తీసుకుని ముందుకు సాగడం జరుగుతుంది అన్నారు. 1969లో అధికార కాంగ్రెస్ పార్టీకి జగ్జీవన్‌రామ్ అధ్యక్షుడయ్యారు అని 1977లో ఇందిరాగాంధీ నియంతృత్వ విధానాలతో విభేదించి, కాంగ్రెస్ పార్టీపై తిరుగుబాటు ప్రకటించి బయటకు వచ్చిన జగ్జీవన్‌రామ్ 'ప్రజాస్వామ్య కాంగ్రెస్' (కాంగ్రెస్ ఫర్ డెమొక్రసీ) అనే పార్టీని స్థాపించారు అని, 1980 మార్చిలో 'కాంగ్రెస్ (జె)' పేరుతో పార్టీని స్థాపించారు అని తెలిపారు. ఈ దేశం, ఈ ప్రజలు బాబూజీ సేవలను ఎప్పటికీ గుర్తుంచు కోగలదు అని, సామాజిక, రాజకీయ బానిసత్వాలపై జీవితాంతం యుద్ధం చేసిన బాబూజీ ఎప్పటికీ, ఎల్లరకీ స్ఫూర్తిదాత, ఆదర్శనీయుడు అని ఎమ్మెల్యే అన్నారు. అణగారిన సమూహాల మహానాయకుడు, నిజమైన భారత 'రత్న' డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ అని, ఆయన చూపిన బాటలో మనమంతా ముందుకు సాగాలని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, పార్టీ ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్, జే సి ఎస్ కన్వీనర్ గొర్లి మాధవరావు, స్టేట్ డైరెక్టర్ జాన్సాద శ్రీదేవి, జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షులు సర్వశెట్టి శ్రీనివాసరావు, మాదిగ ఫెడరేషన్ సంఘం సభ్యులు, వివిధ వార్డుల కౌన్సిలర్ సభ్యులు, గ్రామాల సర్పంచ్లు, వైసీపీ సీనియర్ నాయకులు, దళిత సంఘాల నాయకులు, జిల్లా మాదిగ సమైక్య సంఘం సభ్యులు, జేసీపీ సభ్యులు, స్థానిక ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అదే జోరుతో ప్రచార హోరు

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం నియోజకవర్గంలో ఎన్ డి ఎ కూటమి అభ్యర్థి బోనెల విజయచంద్ర ఎన్నికల ప్రచారానికి రోజురోజుకూ ఆదరణ పెరుగుతూ వస్తోంది. పార్వతీపురం పట్టణంతో పాటు, రూరల్ మండలాల్లో బాబు సూపర్ సిక్స్ పథకాంతో ప్రచారం చేపడుతున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం మండలం వెంకంపేట గ్రామంలో నియోజకవర్గయంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం ప్రచారం చేపట్టి ఇంటింటికి వెళ్లి బాబు సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా బోనెల విజయచంద్ర మాట్లాడుతూ, రానున్న ఎన్నికల్లో కేంద్రం, రాష్ట్రంలో ఎన్ డి ఎ విజయం సాధించి ప్రభుత్వాలు ఏర్పాటు చేయడం భాయమని ధీమాను వ్యక్తం చేశారు. వైకాపా పాలనపై విరక్తి చెంది బాబు సూపర్ సిక్స్ పథకాలకు ఆకర్షితులై రోజు

ఎన్నో కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరుతున్నాయని చెప్పారు. వైకాపా నాయకుల మాయ మాటలకు, ప్రలోభాలకు గురికావద్దని పిలుపునిచ్చారు. ఎన్ డి ఎ సారథ్యంలో కేంద్రంలోని మోదీ సహకారంతో చంద్రబాబు రాష్ట్రానికి పునర్ వైభవం తీసుకువస్తారని అన్నారు. ఎమ్మెల్యేగా తనను అత్యధిక మెజారిటీతో గెలిపించి నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ టీడీపీ నాయకులు టీడీపీ, జనసేన, బిజెపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

స్వచ్ఛందంగా రాజీనామా చేసిన వాలంటీర్లు

చోడవరం, (విశాఖ సమాచారమ్): చోడవరం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి బాసటగా నిలుస్తూ రాష్ట్రవ్యాప్తంగా అనేక చోట్ల వాలంటీర్లు స్వచ్ఛందంగా రాజీనామాలు చేస్తున్నారు. దానిలో భాగంగా చోడవరం నియోజకవర్గంలో కూడా వాలంటీర్లు రాజీనామా పర్వం ప్రారంభమైంది. శుక్రవారం నియోజకవర్గ పరిధిలో గల రోలుగుంట మండలం శరభవరం సచివాలయం పరిధిలో శరభవరం, అర్ల పంచాయతీ గల వాలంటీర్లు స్వచ్ఛందంగా రాజీనామా చేశారు. ఈ మేరకు గ్రామ కార్యదర్శికి తమ రాజీనామా పత్రాలను అందజేశారు.

జోరుగా సాగుతున్న జోగన్న ఎన్నికల ప్రచారం

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం మున్సిపాల్టీలో గల 27 వార్డులో పార్వతీపురం ఎమ్మెల్యే, వైసీపీ అభ్యర్థి అలజంగి జోగారావు స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇటీవల వైసీపి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలానే ప్రతి గడపకు వెళ్లి ముచ్చటించారు. తమ ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు, మౌలిక సదుపాయాల కల్పన చేస్తున్న జగనన్న / జోగన్నల ప్రభుత్వనికే తమ మద్దతు అని ఓటర్లు స్పష్టం చేశారు. ఫ్యాను గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే అలజంగి జోగారావు స్థానిక ప్రజలను ఈ సందర్భంగా కోరారు.

బాలల పాలిట శాపాలు బాల్యవివాహాలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): బాల్యవివాహాలు బాలల పాలిట శాపాలని డాక్టర్ దామోదరం సంజీవయ్య నేషనల్ లా యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కె.సుధ అన్నారు. స్థానిక ఆంధ్ర విశ్వ విద్యాయం జాతీయ సేవా పథకం సెమినార్ హాల్లో ప్రోగ్రాం అధికారులకు మూడు రోజులపాటు నిర్వహిస్తున్న యువజన హక్కులు- న్యాయ సహాయం అనే శిక్షణా కార్యక్రమంలోని రెండవ రోజైన శుక్రవారం బాల్య వివాహాల నిషేధ చట్టం - 2006 పై అమె ప్రసంగిస్తూ- బాల్యవివాహాలను నిషేధించినప్పుడే సామాజిక ప్రగతి సాధ్యపడుతుందని అన్నారు. అనంతరం బాల కార్మిక నిషేధ చట్టంపై ఆచార్య ఎన్.నిర్మల, ఇన్సర్మేషన్ టెక్నాలజీ ఏక్స్ - 2000 పై డాక్టర్ దామోదరం సంజీవయ్య నేషనల్ లా యూనివర్సిటీ ఇంచార్జి రిజిస్ట్రార్ డాక్టర్ సి.పి. నందిని, పని ప్రదేశాలలో లైంగిక వేధింపుల నిషేధ చట్టం- 2013 పై ఆంధ్ర విశ్వవిద్యాలయ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ లా కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య వి. విజయలక్ష్మి కీలక ప్రసంగాలు చేశారు. అంతకుముందు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు అంతా వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాలను జాతీయ సేవా పథక ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎస్. హరినాథ్ సమన్వయపరచగా, డాక్టర్ పల్లవి కన్వీనర్‌గా వ్యవహరించారు. సమతా కళాశాల పీడీ జి.రామకృష్ణ ప్రోగ్రాం ఆఫీసర్‌గా కార్యక్రమంలో 40 మంది ప్రోగ్రాం అధికారులు, జాతీయ సేవా పథక కార్యాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

ఉసిరికాయను తేనెలో నానబెట్టి తింటే బరువు తగ్గడంతో పాటు మరిన్ని ఆరోగ్య ప్రయోజనాలు

ఉసిరికాయ ఆరోగ్యానికి చాలా మంచిది, ఇందులోని మొత్తం పోషకాలు ఆరోగ్యానికి చాలా మంచిది. ఉసిరి కాయను ఉప్పు అద్దుకుని తింటారు, కానీ తేనెతో ఉసిరికాయ? దీని వల్ల కలిగే లాభాలేంటో తెలుసా? బరువు తగ్గడంతో పాటు కలిగే మరిన్ని ప్రయోజనాలను తెలుసుకుందాం:

తేనెలో ఉసిరికాయని ఎలా ఉపయోగించాలి?

ఉసిరికాయ పచ్చిగా తింటే చాలా లాభదాయకం, కానీ కొందరికి పచ్చిగా తినడం కష్టం, అందుకే ఉప్పులో అద్దుకుని తింటారు, కానీ ఉప్పు ఎక్కువగా తినడం ఆరోగ్యానికి మంచిది కాదు, కాబట్టి తేనెలో తింటే మంచిది. తేనెలో వేస్తే ఎక్కువ కాలం ఉంటుంది. అలాగే ఈ ఉసిరికాయ తినడానికి చాలా రుచిగా ఉంటుంది.

దీన్ని తినడం వల్ల ఈ ముఖ్యమైన ప్రయోజనాలు లభిస్తాయి

రోగనిరోధక శక్తిని పెరుగుతుంది

ఉసిరికాయ మరియు తేనె చాలా మంచివి. తేనెలో ఊరించిన ఉసిరికాయ తినడం వల్ల విటమిన్ సి లభిస్తుంది మరియు తేనెలో యాంటీ బాక్టీరియల్ లక్షణాలు ఉంటాయి. ఇది బ్యాక్టీరియా మరియు జెర్మ్స్ నుండి రక్షణను అందిస్తుంది.

శరీరంలోని మలినాలను తొలగించడంలో సహాయపడుతుంది

శరీరంలోని మలినాలను తొలగించడంలో ఇది చాలా సహాయపడుతుంది. శరీరంలో మలినాలు ఉంటే, అది వ్యాధులు మరియు క్యాన్సర్ కణాలకు కారణమవుతుంది. అదే శరీరంలోని మలినాలు తొలగిపోతే శరీరం ఆరోగ్యం పెరిగి రోగాలు తగ్గుతాయి.

జీర్ణక్రియకు మంచిది

తేనెలో ఊరించిన ఉసిరికాయ శరీరానికి పోషకాలను గ్రహించి మంచి జీర్ణక్రియను నిర్వహించడానికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. మంచి జీర్ణక్రియ మొత్తం ఆరోగ్యానికి దారితీస్తుంది. తేనెలో జిడిపప్పు మంచి పొట్ట ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో సహాయపడుకుంది.

గుండె ఆరోగ్యానికి మంచిది

ఉసిరికాయ మరియు తేనె కలయిక గుండె ఆరోగ్యానికి కూడా చాలా మంచిది. ఇది కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడుకుంది. చెడు కొలెస్ట్రాల్ తగ్గడం గుండె ఆరోగ్యానికి చాలా మంచిది.

చర్మ కాంతిని పెంచుతుంది

తేనె మరియు గూస్బెర్రీ కాంబినేషన్ చర్మం యొక్క మెరుపును పెంచడంలో కూడా సహాయపడుతుంది. వీటిలో ఉండే విటమిన్ సి కొల్లాజెన్ ఉత్పత్తికి సహాయపడుతుంది, తద్వారా చర్మంలో యవ్వనాన్ని కాపాడుతుంది. అంతే కాకుండా, అనేక రకాల చర్మ సమస్యలను దూరం చేయడంలో కూడా ఇది చాలా సహాయపడుతుంది.

శ్వాస సమస్యలు ఉన్నవారికి ఉత్తమం

శ్వాస సమస్యలను తగ్గించడానికి లేదా నియంత్రించడానికి శ్వాస సమస్యలు ఉన్నవారు దీనిని ఉపయోగించవచ్చు.

బరువు తగ్గడంలో సహాయపడవచ్చు

బరువు తగ్గాలని ప్రయత్నించే వారికి ఇది మంచిది. మీరు స్నాక్స్ తినాలనుకున్నప్పుడు, అది రుచిగా ఉంటుంది మరియు ఆకలిని నియంత్రించడంలో సహాయపడుతుంది.

తెల్ల జుట్టును వదిలించుకోవడానికి ఉసిరి, మెంతి, కరివేపాకుతో పాటు వీటిని కూడా ప్రయత్నించండి

మనలో ఏ ఒక్కరూ కోరుకోని మరియు అంగీకరించలేని ఏకైక విషయం వృద్ధాప్యం. ఇది ప్రతి సంవత్సరం మాత్రమే పాతదే అవుతుంది. దానిని అంగీకరించే మన మనస్సు మాత్రమే దానిని అంగీకరించడానికి వెనుకాడుతుంది. పుట్టినప్పటి నుంచి చనిపోయే వరకు అందంగా కనిపించాలని కోరుకోవడం మానవ సహజం. నేటి కలుషిత వాతావరణం వల్ల చాలా మందికి చిన్న వయసులోనే జుట్టు నెరిసిపోతుంది.

వయస్సు పైబడినప్పుడు తెల్ల జుట్టు అమోద యోగ్యమైనది. అంటే చిన్న వయసులో వస్తే ఎవరైనా ఖచ్చితంగా ఒప్పుకోరు. ఈ గ్రే హెయిర్ సమస్య అందాన్ని పాడుచేయడమే కాకుండా ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసి ఒత్తిడిని కలిగిస్తుంది.

ఒక వ్యక్తి 25 ఏళ్లలోపు నెరిసిన జుట్టును అభివృద్ధి చేస్తే, దానిని ప్రీమెచ్యూర్ గ్రే హెయిర్ అంటారు. ఇదే జరిగితే, అది విటమిన్ బి12 లోపం లేదా ఇనుము లోపం వల్ల కావచ్చు. అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, ప్రోటీన్, రాగి మరియు ఇతర ముఖ్యమైన విటమిన్ల లోపం కూడా మొటిమలకు కారణం కావచ్చు.

తెల్ల జుట్టు సమస్యను ఎలా ఎదుర్కోవాలి?

తెల్ల జుట్టును నివారించడానికి ఆరోగ్యకరమైన ఆహారం మాత్రమే మార్గం. ఆహారంలో ఆకుపచ్చని కూరగాయలు, ఆకుకూరలు, పెరుగు మరియు పండ్లు చేర్చండి. అటువంటి ఆరోగ్యకరమైన ఆహారం మరియు క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల జుట్టు నెరిసిపోకుండా మరియు బలోపేతం అవుతుంది.

తెల్ల జుట్టు బాధితులు ఏమి చేస్తారు, మీరు అడుగుతారు? అలాంటి వారికి కొన్ని సింపుల్ హెూం రెమెడీస్ ఉన్నాయి. కేవలం బ్యూటీ సెలూన్‌లకు వెళ్లి కలరింగ్ చేయడం, డై కట్టుకోవడం, హెయిర్ మాస్క్‌లు వేసుకోవడం వంటివి చేయకండి. ఇక్కడ, మీరు ఇంట్లోనే చేయగలిగే సాధారణ జుట్టు సంరక్షణ పద్ధతులను ప్రయత్నించండి. ఇవి ఖచ్చితంగా పనిచేస్తాయి.

ఉసిరి మరియు మెంతితో హెయిర్ మాస్క్

దుకాణాల్లో సులభంగా లభించే ఉసిరికాయ పొడిని తీసుకోండి. కొంచెం మెంతిపొడిని గ్రైండ్ చేయండి. ఈ 2 పొడర్‌లను నీటితో కలిపి పేస్ట్‌లా చేయండి. రాత్రి పడుకునే ముందు దీన్ని మీ జుట్టుకు పట్టించి రాత్రంతా అలాగే ఉంచండి. ఉదయాన్నే తేలికపాటి షాంపూతో మీ జుట్టును కడగాలి. ఉసిరికాయలో సమృద్ధిగా ఉండే విటమిన్ సి మరియు మెంతికూరలోని వివిధ పోషకాలు జుట్టు నాణ్యతను మెరుగుపరుస్తాయి. ఈ రెండూ కలిసి, జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తాయి మరియు తెల్ల జుట్టును నివారిస్తాయి.

కరివేపాకు మరియు కొబ్బరి నూనె

కొంచెం కొబ్బరి నూనెను తీసుకుని, కొన్ని కరివేపాకు వేసి మరిగించాలి. నూనె వేసి ఆకులు నల్లబడే వరకు మరిగించాలి. తరువాత, నూనెను చల్లబరచండి, ఫిల్టర్ చేసి ఉంచండి. తయారు చేసిన ఈ నూనెను మీ తలకు పట్టించి బాగా మసాజ్ చేసి రాత్రంతా నాననివ్వండి. మరుసటి రోజు ఉదయం లేచి తేలికపాటి షాంపూతో మీ తలను కడగాలి. ప్రతిసారీ తలస్నానం చేసే ముందు మొదటి రాత్రి ఈ నూనెను మీ తలకు రాసుకుని, మరుసటి రోజు తలస్నానం చేయాలని గుర్తుంచుకోండి. కరివేపాకులోని విటమిన్ బి హెయిర్ పోలికల్స్ నుండి మెలనిన్‌ను తొలగించడంలో సహాయపడుతుంది మరియు తెల్ల జుట్టును తిప్పికొడుతుంది.

బ్లాక్ టీ: ఒక టంబ్లర్ నీటిలో, 3 టేబుల్ స్పూన్ల బ్లాక్ టీ ఆకులను జోడించండి. అలాగే, ఒక టీస్పూన్ ఉప్పు కలపండి. ఒక టంబ్లర్ నీటిని సగం టంబ్లర్ వరకు తగ్గించే వరకు మరిగించండి. తరువాత, దానిని ఫిల్టర్ చేసి చల్లగా ఉంచండి. ఈ తయారుచేసిన మిశ్రమాన్ని తలస్నానం చేసిన తర్వాత జుట్టుకు పట్టించాలి. ఇది ఎలాంటి రసాయనాలు లేని సహజమైన హెయిర్ డై. ఈ బ్లాక్ టీని ఉపయోగించడం ద్వారా మీరు మృదువైన జుట్టును కూడా పొందవచ్చు.

బాదం నూనె మరియు నిమ్మరసం: బాదం నూనె మరియు నిమ్మరసం 2:3 నిష్పత్తిలో కలపండి. ఈ మిశ్రమాన్ని జుట్టు మూలాలపై అప్లై చేసి బాగా మసాజ్ చేయాలి. 30 నిమిషాల తర్వాత, తేలికపాటి షాంపూతో మీ తలను కడగాలి. విటమిన్ ఇ పుష్కలంగా ఉండే బాదం నూనె మూలాలకు పోషణనిస్తుంది మరియు అకాల తెల్ల జుట్టును నివారిస్తుంది. విటమిన్ సి పుష్కలంగా ఉండే నిమ్మరసం జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది.

సహజ హెన్నా మరియు కాఫీ మిక్స్: సహజమైన హెయిర్ కలరింగ్ హెన్నా. నాణ్యమైన కెమికల్ ఫ్రీ హెన్నాను ఎంచుకుని ఉపయోగించడం చాలా ముఖ్యం. ఎందుకంటే పాపుల్లో రసాయనాలతో కూడిన గోరింటాకు కూడా ఉంటుంది. ఉపయోగించాల్సిన పదార్థాన్ని ఎంచుకోవడం చాలా ముఖ్యం. హెన్నా మరియు కాఫీని ఉపయోగించడం ద్వారా మీరు నెరిసిన జుట్టును సులభంగా వదిలించుకోవచ్చు. 2-3 కప్పుల నీటిలో కొంచెం కాఫీ పొడి వేసి మరిగించాలి. తరువాత, మిశ్రమాన్ని చల్లబరచండి. అలాగే హెన్నా పౌడర్ వేసి పేస్ట్ లా కలపాలి. ఈ మిశ్రమాన్ని కొన్ని గంటలపాటు నాననివ్వాలి. తరువాత, ఒక టేబుల్ స్పూన్ గూస్బెర్రీ ఆయిల్ / బాదం నూనె / కొబ్బరి నూనె / ఆవాల నూనె కలపండి మరియు మీ జుట్టుకు అప్లై చేయండి. ఒక గంట తర్వాత, తేలికపాటి షాంపూని ఉపయోగించి శుభ్రం చేసుకోండి. ఈ కలయిక తెల్ల జుట్టును తగ్గించడంలో సహాయపడుతుంది మరియు మృదువైన జుట్టును పొందడంలో సహాయపడుతుంది.

గ్లైసిమిక్ ఇండెక్స్ తక్కువ గల పండ్లు

21 వ శతాబ్దపు కాలంలో వేగవంతమైన జీవన శైలి వలన అనేక ఆరోగ్య సమస్యలు కలుగుతున్నాయి. ప్రస్తుత కాలంలో ప్రపంచవ్యాప్తంగా మధుమేహం ఒక ప్రమాదకరమైన ఆరోగ్య సమస్యగా మారింది. ఈ పరిస్థితిలో శరీరంలోని క్లోమ గ్రంథి గ్లూకోస్ స్థాయిని నిర్వహించే ఇన్సులిన్ ని ఉత్పత్తి చేయదు.. లేదా శరీరంలోని కణాలు ఇన్సులిన్ కి స్పందించవు. కానీ బ్లడ్ షుగరని నియంత్రించడానికి కొన్ని విధానాలు ఉన్నాయి. సరైన మందులు మరియు జీవన శైలిని పాటించటం ద్వారా మధుమేహులు వారి వ్యాధిని తగ్గించుకోవచ్చు. కొన్ని రకాల పండ్లు తినటం ద్వారా మధుమేహ వ్యాధి స్థాయిని తగ్గిస్తాయి.

డయాబెటిస్ రోగులు తినవలసిన 5 పండ్లు

నారింజ.. నారింజ ఒక సిట్రస్ ఫ్రూట్. సిట్రస్ పండ్లు మధుమేహం వ్యాధి గ్రస్తులకు ఎంతగానో ఉపయోగపడతాయి. ముఖ్యంగా నారింజ తక్కువ గ్లైసిమిక్ ఇండెక్స్‌ని కలిగి ఉంటుంది. ఇవి మధుమేహ రోగులకు ఉపయోగకరం. నారింజలో విటమిన్ సి, ఫ్లేవనాయిడ్ యాంటీఆక్సిడెంట్లు మరియు ఫైబర్ కూడా ఎక్కువగా ఉన్నాయి.

నేరేడు పండ్లు.. మధుమేహ వ్యాధిగ్రస్తులకు నేరేడు పండ్లు ఎంతగానో ఉపయోగపడతాయి. ఇందులో విటమిన్ ఎ, విటమిన్ సి, విటమిన్ బి మరియు విటమిన్ డి వంటి పోషకాలు ఎక్కువగా ఉంటాయి. ఇవి బ్లడ్ షుగర్ పెరిగే స్థాయిలను తగ్గించడంలో సహాయపడతాయి.

గ్రీన్ యాపిల్.. మధుమేహులకు గ్రీన్ యాపిల్ ఒక సూపర్ ఫుడ్ అని చెప్పవచ్చు. గ్రీన్ యాపిల్ లో కరిగే ఫైబర్, నియాసిన్, జింక్, బరన్ మరియు ఇతర మినరల్స్ ఎక్కువగా ఉంటాయి. ఈ మూలకాలాన్ని రక్తంలో చక్కెరను నియంత్రించడంలో ఉపయోగపడతాయి. రెడ్ యాపిల్ లో చక్కర స్థాయిలు అధికంగా ఉంటాయి. వీటితో పోలిస్తే గ్రీన్ యాపిల్ లో చక్కర శాతం చాలా ఉంటుంది.

జామ పండు.. జామ పండులో తక్కువ గ్లైసిమిక్ ఇండెక్స్ ఉంటుంది. అంతేకాకుండా జామపండ్లలో సోడియం కూడా తక్కువగా ఉంటుంది. పొటాషియం ఎక్కువగా ఉంటుంది. మధుమేహ వ్యాధి గల వారికి పొటాషియం చాలా ముఖ్యం. నారింజతో పోలిస్తే జామపండులో నాలుగు రెట్లు ఎక్కువగా విటమిన్ సి ఉంటుంది.

పియర్.. పియర్ లో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది, కాబట్టి ఇది రక్తంలో చక్కెర స్థాయిని తొందరగా పెరగడాన్ని అనుమతించదు. ఇందులో విటమిన్ ఎ, విటమిన్ సి, విటమిన్ ఈ, విటమిన్ బి1 , విటమిన్ B2, విటమిన్ B3 మరియు విటమిన్ బి9 పుష్కలంగా ఉన్నాయి. పియర్‌లో పొటాషియం, కాల్షియం మరియు జింక్ కూడా పుష్కలంగా ఉంటాయి. వీటిలో యాంటీ ఆక్సిడెంట్లు మరియు కెరోటినాయిడ్స్ కూడా ఉంటాయి.

ప్లాస్టిక్ స్ట్రాలు వాడతున్నారా ?

సమ్మర్ వచ్చేసింది. ఈ వేడిని తట్టుకోవడానికి చాలా మంది కూడా (డ్రింక్స్)పై ఆధారపడతారు. అవి హెల్తీనే. కానీ, వీటిని తాగేందుకు చాలా మంది ప్లాస్టిక్ స్ట్రాలు వాడడం సరైన పద్ధతి కాదని అంటున్నారు నిపుణులు. ఎందుకంటే ఇది కరిగిపోవడానికి చాలా రోజులు పడుతుంది. ఇది మట్టిలో కలిసినప్పుడు విషపూరితంగా మారుతుంది. దీని వల్ల మొక్కలు, వన్యప్రాణులు, చేపలు, మానవులకి మంచిది కాదు.

స్ట్రాలు..

స్ట్రాలలో కూడా చాలా రకాలు ఉంటాయి. ఇందులో BPA ఫ్రీ అని మెన్షన్ చేసినప్పటికీ, అవి కూడా పర్యావరణానికి హాని కలిగించే ఇతర హానకర రసాయనాలు కలిగి ఉంటాయి. వీటిని రీసైకిల్ చేయడం కష్టం. పూర్తిగా భూమిలో కలవడానికి ఏళ్ళకి ఏళ్ళు గడుస్తాయి. కాబట్టి, వీటిని వాడకపోవడమే మంచిది.

విచ్చిన్నం కాకుండా..

ఈ ప్లాస్టిక్ స్ట్రాలు పూర్తిగా విచ్ఛిన్నం కాకుండా చిన్న చిన్న కణాలుగా విడిపోయి పర్యావరణంలో ఎక్కడో ఒకచోట ఉండి పర్యావరణానికి హానిచేస్తాయి. డయాక్సిన్ ఉద్గారాలను విడుదల చేయడం వల్ల వీటిని కాల్చడం కూడా మంచిది కాదు.

ఎక్కువగా వాడితే..

ఈ ప్లాస్టిక్ స్ట్రాలని ఎక్కువగా వాడితే ఆరోగ్యానికి అస్సలు మంచిది కాదని చెబుతున్నారు. వీటి వల్ల నోటిలో గాయాలు, కంటి గాయాల, శ్వాస సమస్యలు, ఇతర సమస్యలొస్తాయి.

జల కాలుష్యం..

వీటిని నీటిలో, వాగులు, చెరువులు, సముద్రాల్లో వేసినప్పుడు కూడా అవి జల చర జీవరాశులకి మంచిది కాదు. అందుకే వాటిని చెత్తగా నీటిలో పారవేయడం మంచిది కాదు. ప్రతి సంవత్సరం కూడా చాలా మంది స్ట్రాలని వాడతున్నారు. ఇవి తిరిగి చెత్తగా మారి పర్యావరణంలోకి చేరి చాలా సమస్యలకి కారణంగా మారుతుంది.

వీటి బదులు..

ప్లాస్టిక్ స్ట్రాలని వాడే బదులు స్టెయిన్ లెస్ స్టీల్, మెటల్, పేపర్ స్ట్రాలని వాడడం మంచిది. దీని వల్ల ఎలాంటి సమస్యలు రాకుండా ఉంటాయి.

అరికాళ్ళు దురదగా ఉంటున్నాయా?

శరీరంలో అతి ముఖ్యమైన అవయవం కాలేయం. గుండె, మెదడు శరీరానికి ముఖ్యమైనవి. కాలేయం కూడా మానవ శరీరానికి అంతే ముఖ్యమైనది. కాలేయం ప్రభావితమైతే, శరీరం మొత్తం ప్రభావితమవుతుంది. అందుకే ప్రతిఒక్కరూ కాలేయ ఆరోగ్యం పట్ల కూడా అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం, బాధ్యత ఖచ్చితంగా ప్రతి ఒక్కరిపైన ఉంటుంది. కాలేయం దెబ్బతింటే బాగుచేసుకోలేం. కానీ, ప్రస్తుత ఆహారపు అలవాట్లు, అదుపుకి జీవన శైలికారణంగా చాలా మంది కాలేయం దెబ్బ తినడం, ఊపిరితిత్తులు చెడిపోవడం వంటి సమస్యల బారినపడుతున్నారు. మద్యపానం, ధూమపానం వంటి అలవాట్లు కారణంగా ఎక్కువ మంది ఇలాంటి సమస్యల బారినపడుతున్నారు. శరీరంలో కాలేయం దెబ్బతింటే మనలో అనేక సంకేతాలు కనిపిస్తాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఆ సాంకేతాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం.

అరికాళ్ళు దురద : అరికాళ్ళు తరచుగా దురదగా ఉంటాయి. ఈ దురద అంత తేలికగా తగ్గదు. ముఖ్యంగా పాదాల అడుగుభాగంలో విపరీతమైన దురదలు రావడం కాలేయం దెబ్బతినడానికి సంకేతం.

అరికాళ్ళలో వాపు, నొప్పి : కొంతమంది తరచుగా వారి పాదాల దిగువ భాగంలో లేదా అరికాళ్ళలో వాపు, నొప్పిని అనుభవిస్తారు. ఇలాంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయవద్దు. కాలేయంలో ఏదో లోపం ఉందని అర్థం చేసుకోవాలి ఎక్కువ కాలం నిర్లక్ష్యం చేస్తే కాలేయం చెడిపోవడం ప్రారంభమవుతుంది.

పాదాల దుర్వాసన : తరచుగా పాదాల దుర్వాసన, ముఖ్యంగా అరికాళ్ళ నుండి దుర్వాసన వచ్చినట్లయితే నిర్లక్ష్యం చేయకూడదు. పాదాల దుర్వాసన కాలేయ వ్యాధికి ఒక లక్షణం కావచ్చు.

వెచ్చని పాదాలు : కొన్ని సందర్భాల్లో, పాదం దిగువ భాగం అంటే అరికాలు వెచ్చగా అనిపించవచ్చు. ఇది కాలేయ సమస్యకు సంకేతం. కాలేయం రక్తాన్ని సరిగ్గా శుభ్రం చేయనప్పుడు, అరికాళ్ళు వెచ్చగా ఉంటాయి.

పాదాలలో ఎడెమా : ఇది పాదాలలో వాపు, గుంటలు ఏర్పడే వ్యాధి. కాలేయం సరిగా పనిచేయడం లేదనే సంకేతం. వెంటనే వైద్యుడిని సంప్రదించండి.

కాలి గోరు శిలీంధ్రం: టోనెయిల్ ఫంగస్ కాలేయం దెబ్బతినడానికి సంకేతం.

కాలి గోళ్లలో తెల్లదనం : గోళ్లు తెల్లగా మారడం ప్రారంభించినట్లయితే, అది కాలేయం దెబ్బతినడానికి సంకేతం కావచ్చు. ఈ లక్షణాలన్నీ ఇతర కారణాల వల్ల సంభవించినప్పటికీ, అటువంటి సందర్భాలలో వైద్యుడిని సంప్రదించడం అవసరం.

కాలేయం ఆరోగ్యం కోసం కోడి మాసం, సీఫుడ్, టీన్స్ వంటి లీన్ ప్రోటీన్స్ ఆహారం తీసుకోవటం అవసరం ఉంది. ముఖ్యంగా ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ ఉన్న ఆహారాలు ఎక్కువగా తీసుకోవటం మంచిది. కాలేయం ఆరోగ్యం కోసం గ్రీన్ టీ తీసుకోవాల్సిన అవసరం ఉంది. కాలేయం ఆరోగ్యం కోసం ఆలివ్ ఆయిల్ లు ఆహారంలో ఉపయోగిస్తే మంచిది. ఆలివ్ ఆయిల్‌లో ఆరోగ్యకరమైన కొవ్వు ఉంటుంది. ఇది కాలేయంలో కొవ్వు పేరుకుపోయిన వ్యర్థాలను తొలగిస్తుంది. అలాగే, కాలేయం ఆరోగ్యం కోసం డ్రైఫ్రూట్స్ తీసుకోవడం కూడా మంచిది. డ్రై ఫ్రూట్స్, నట్స్ వంటి ఆహారం కాలేయ పనితీరును బాగా మెరుగుపరుస్తాయి.

వాము ఆకు తింటే ఆరోగ్యానికి కలిగే ప్రయోజనాలు

వాము ఆకు. వాము ఆకులోని యాంటీ ఆక్సిడెంట్స్, విటమిన్స్, ప్రోటీన్స్ వంటి ఖనిజాలు శరీర ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఇంకా ఈ వాము ఆకు తీసుకుంటే కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏమిటో తెలుసుకుందాము. వాము ఆకు సీజనలిగా వచ్చే జలుబు, దగ్గు సమస్యలను దూరం చేస్తుంది.

వాము ఆకు తింటుంటే జీవక్రియ సక్రమంగా జరుగుతుంది. అజీర్ణ సమస్యతో కడుపు ఉబ్బరంగా వున్నవారు వాము ఆకు తింటే సమస్య తగ్గుతుంది. అధిక రక్తపోటు సమస్య వున్నవారు వాము ఆకు తింటే బీపీ అదుపులో వుంటుంది.

రక్తంలో చెడ్డ కొలెస్ట్రాల్ వున్నవారు ఈ ఆకును తీసుకుంటే కొవ్వు తగ్గుతుంది. డయాబెటిస్ ఉన్నవారు వాము డికాషన్‌ను తాగితే వ్యాధి నుండి ఉపశమనం లభిస్తుంది. కొన్ని వాము ఆకులను తీసుకుని బాగా నలిపి వాసన చూస్తే ముక్కు దిబ్బడ తగ్గుతుంది.

బత్తాయి రసం తాగితే?

బత్తాయి రసం. ఈ రసం జీర్ణక్రియలో సహాయ పడుతుంది. బత్తాయి ఆమ్ల స్వభావం కలిగి ఉండటం వల్ల జీర్ణక్రియను సక్రమంగా ఉంచడంలో అద్భుతంగా సహాయపడుతుంది. ఇంకా బత్తాయి వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏమిటో తెలుసుకుందాము. చిగుళ్ళు- దంతాల వ్యాధులను నివారిస్తుంది. రోగనిరోధక వ్యవస్థను పునరుద్ధరిస్తుంది. ఎముకల ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది. కాలేయం, కళ్ళు, చర్మం, కేశాలకు మేలు చేస్తుంది. గర్భధారణలో సమయంలో బత్తాయి రసం తాగుతుంటే మంచిది. బరువు నియంత్రణలో బత్తాయి ఉపయోగపడుతుంది. నాడీ వ్యవస్థకు సహాయం చేసే గుణం బత్తాయి రసంలో వుంది.

మిసిమి

చింతనాత్మక సారస్వతం

విశిష్ట విమర్శకులు

ఆచార్య ఎస్.వి. జోగారావు

– వెలమల సిమ్మన్న

(నిన్నటి తరువాయి)

సుదేష్ణ సోదరుడు కీచకునితో సైరంధ్రిపై దృష్టి మరల్చుమని నచ్చ చెప్పు సందర్భంలో-

"పతి యెఱింగిన దనపాణంబుపై వచ్చు
నను భయంబున నుల్ల మదరు చుండ
జనులు గాంచిన మానుషము దూలు దనకను
పుయిలోటమున మోము పుళ్గిలంగ
బోటికి దోచిన బొలియు దేకుపయను
వెగడున జెయ్యులు వీడు పడగ
బంధుల కగపడ్డ బాయి నన్యయ మను
కలకమై జెమటలు గ్రమ్ముదేర
గ్రీడదెన గొతుకంబురియాడ రతుల
చవులు గొనియాడ నేరని జారపొందు
హృదయమున కీపు సేయమి నెఱుక గలుగు
వారు దీని సుఖంబుగా గోర రెండు"

అని వున్న పద్యానికి మూలం లేదు. అమూలకమైన ఈ పరసతీ సంగమం ధర్మ నిష్ఠకు అధిష్ఠానంగా తిక్కన చెప్పిన వాస్తవికత సువ్యక్తమగుచున్నదని జోగారావుగారు విపులీకరించారు. కీచకవధకు ముందు భీమసేనునితో ద్రౌపది తనకు జరిగిన భంగపాటును చెప్పి బాధపడు తుంది. ఈ సందర్భంలో అమూలకాలు ఎన్నివున్నాయి. ఉదరపోషణకై సుదేష్ణకు ఊడిగం చేస్తున్నాను. అని అమె- "ఒల్లరు రాజు దేవులను నొడ్డులు రాచిన దందనంబు మే నెల్ల జెమర్పగా నలయ కేను క్రమంపడి నిల్చినిల్చి య ల్లల్లన మార్పుం బొనరు నట్లుగ నెట్టకు నేని రాచిమీ తల్లికి భక్తి బెట్టెడు విధంబున బెట్టుడు బ్రహ్మదిట్టుదున్"

అని వాపోయిన విధం మూలంలో లేదు. అవసరం వచ్చినప్పుడు పాత్రల మనోభావాలను చాలా చక్కగా అవిష్కరిస్తాడు తిక్కన అని జోగారావు కొనియాడాడు. జోగారావుగారి అభిమాన కవి తిక్కన. అందుకే ఈ గ్రంథంలో విపరణాత్మక విమర్శే కాక అభినందనాత్మక విమర్శ కూడా చోటు చేసుకుంది. వీరి విమర్శ ఎంతోమందికి ఆదర్శమైంది. వీరాట పర్వానికి తులనాత్మక అధ్యయనం చేసినట్టే, ఇతర పర్వాలకు కూడా తులనాత్మక అధ్యయనంచేయాలని జోగారావుగారు అనుకున్నారు. కాని ఆ పని జరగలేదు. ఇతర పర్వాలకు కూడా జోగారావు గారు విమర్శ రాసివుంటే సహృదయ పరిశోధకులకు పాఠకులకు ఎంతగానో మేలుజరిగేది.

4. తెలుగు జీవుడు: ఇది లక్షణ గ్రంథం. 1968 నవబంధ్ వెలువడింది. పేజీలు 62. ఇందులో బాల ప్రౌఢ వ్యాకరణాలను తులనాత్మకంగా అధ్యయనం చేశారు. బాల ప్రౌఢ వ్యాకర్తలకు సంబంధించిన భేద సాదృశ్యాల్ని రావూరు చక్కగా విపులీకరించారు. జోగారావు గారికి వ్యాకరణం మీద కూడా పట్టు వుందని నిరూపించిన గ్రంథం ఇది. బాల వ్యాకరణం పరిభాష ప్రౌఢ వ్యాకరణ పరిశీలన అనే అంశాలు ఇందులో చోటుచేసుకున్నాయి.

అకారాదిక్రమంలో బాలవ్యాకరణ పరిభాష చెప్పారు. ఏ అంశాల్లో బాల ప్రౌఢ వ్యాకర్తలకు మత భేదాలు వచ్చాయో రావూరుగారు వివులంగా వివేచన చేశారు. అలాంటి 42 అంశాల్ని లోతుగా విశ్లేషించారు. పరవస్తు వారి అభిప్రాయం ఏమిటి? బహుజనపల్లి వారి అభిప్రాయం ఏమిటి? తేలతెల్లం చేశారు. ఇద్దరు వ్యాకర్తల అభిప్రాయాల్ని తులనాత్మకంగా అధ్యయనం చేశారు జోగారావుగారు. ఉదాహరణ- "రాజు" శబ్దం, "రాజు" శబ్దాన్ని "బాలవ్యాకరణం" లో చిన్నయసూరి 'తత్సమం'గా పేర్కొన్నాడు. "ప్రౌఢ వ్యాకరణం" లో బహుజన పల్లి సీతారామాచార్యులు "వైకృతం"గా చెప్పాడు. ఇద్దరు వ్యాకర్తలు ఒకే విషయంపై భిన్నాభి ప్రాయాలు వెలిబుచ్చారు. అయితే ఏది సాధువు? ఏది అసాధువు? అనే విషయమై జోగారావుగారు చర్చచేశారు.

"మహత్త్వంబున స్వార్థ పరంబగు రాజశబ్దము రాజు నాబడు" నని చిన్నయసూరి "బాలవ్యాకరణం"లో తత్సమపరిచ్ఛేదంలో చెప్పాడు. చిన్నయసూరి "రాజు శబ్దంబొక్కటి దంత్యయుక్తంబు కానంబడియెడి" అని తెలియజేశారు. దీని బట్టి సూరిమతంలో "రాజు" శబ్దం తత్సమం, ప్రౌఢ వ్యాకరణ కర్త బహుజన పల్లి సీతా రామాచార్యులు గారు "రాజు వైకృతంబని కొంద అందరు" అని అన్నారు. ఈ గ్రంథంలో తులనాత్మక వివేచన వుంది.

5. అభిజ్ఞాన శాకుంతలం - కాళి దాసు అంతర్యం : "మహాపాసకుడయిన కాళిదాసు అంతర్యమును గ్రహించి అభిజ్ఞాన శాకుంతలమునందలి రూప సౌందర్య సారమును సంగ్రహించి సహృదయ సారస్వతలోకమునకు ఆస్వాద యోగ్య మొనరించిన ఘనుడు శ్రీ యస్వీ జోగారావుగారు

– డాక్టర్ పెన్నెళ్ళ వేంకటరాజు

ఇది జనవరి 1987లో వెలువడింది. దీన్ని శ్రీనివాస భారతి, భీమవరం వారు ప్రచురించారు. శ్రీ మత్తిరుమల డా వేంకట శ్రీనివాసాచార్యుల గారికి అంకితం ఇచ్చారు. ఇందులో 32 పేజీలు వున్నాయి.. అభిజ్ఞాన శాకుంతలం విశిష్టత గూర్చి, కాళిదాసు గొప్పతనం గూర్చి ఇందులో వివరించారు. **(తరువాయి రేపటి సంచికలో)**

ఏషియన్ పెయింట్స్ బ్రాండ్ అంబాసిడర్‌గా విరాట్ కోహ్లి

'నియో భారత్ లాటెక్స్ పెయింట్' కు ప్రచారం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): భారత్‌లో అగ్రగామి పెయింట్, డెకొర్ కంపెనీ ఏషియన్ పెయింట్స్ కొత్తగా లాంచ్ చేస్తున్న 'నియో భారత్ లాటెక్స్ పెయింట్'కు క్రికెట్ ఐకాన్ విరాట్ కోహ్లిని బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించు కుంది. నియో భారత్ లాటెక్స్ పెయింట్‌తో ఏషియన్ పెయింట్స్ పరిశ్రమలో తమ ఉనికిని పెంచుకోనుంది. నియో భారత్ లాటెక్స్ పెయింట్ అనేది ప్రత్యేకమైన పాలిమర్ టెక్నాలజీని కలిగి ఉంది. ఈ పెయింట్ అందమైన ఫినిష్, ఎక్కువ కవరేజ్, మెరుగైన వాషబులిటీని అందిస్తుంది. ఈ 'నియో భారత్ కోసం రూపొందించిన 'కలర్స్ ఆఫ్ ప్రోగ్రెస్' అనే ట్యాగ్‌లైన్ వలే.. ఉజ్వల భవిష్యత్తు కోసం వెతుకుతున్న లక్షలాది మంది భారతీయులకు అలంబనగా నిలిచి విజయాన్ని చేరుకొనే వారి ప్రస్థానానికి ఏషియన్ పెయింట్స్ తోడుగా ఉండేందుకు నిర్ణయించుకుంది.

ఈ సందర్భంగా ఏషియన్ పెయింట్స్ లిమిటెడ్, ఎండీ, సీఈవో అమిత్ సింగల్ మాట్లాడుతూ నియో భారత్ లాటెక్స్ పెయింట్ వినియోగదారుల అవసరాలను అనుగుణంగా ఉంటుందన్నారు. విరాట్‌తో కలిసి పని చేస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు. ఈ విన్నూత్న బ్రాండ్‌కు కోహ్లి అంబాసిడర్‌గా వచ్చి మాలో ఉత్సాహాన్ని పెంచుతున్నారని తెలిపారు. ఆయన వ్యక్తిత్వం నవభారతపు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుందన్నారు. కోహ్లి ప్రభావం ఈ వినూత్న ఉత్పత్తికి చక్కగా కలిసి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నియో భారత్ పెయింట్ కేటగిరీని పునర్నిర్వచించడమే కాకుండా భారతదేశంలో పరిశ్రమ వృద్ధికి బాసటగా నిలుస్తుందన్నారు.

ఈ సందర్భంగా విరాట్ కోహ్లి మాట్లాడుతూ గొప్ప విలువలకు ప్రసిద్ధి చెందిన బ్రాండ్‌తో అనుబంధం కలిగి ఉన్నందుకు సంతోషిస్తున్నానన్నారు. ఏషియన్ పెయింట్స్ కేవలం ఒక బ్రాండ్

మాత్రమే కాదని, ఇది నాకు క్రికెట్ లాంటిదని తెలిపారు. ప్రతి భారతీయుడి ఇంట్లో భాగం కావడం వల్ల మన జీవితాలలో ఉల్లాసాన్ని కలిగిస్తుందన్నారు. ఈ నవీన మార్పుల గమనంలో అడుగులు కలుపుతూ, ఏషియన్ పెయింట్స్ నియో భారత్ లాటెక్స్ పెయింట్‌ను ప్రారంభించడంలో భాగస్వామి అవుతున్నందుకు గౌరవంగా ఉందన్నారు.

ఏయూలో జగ్జీవన్‌రామ్ జయంతి నిర్వహణ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రవిశ్వవిద్యా లయంలో బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని గురువారం ఉదయం నిర్వహించారు. ఏయూలోని జగ్జీవన్‌రామ్ విగ్రహానికి ఏయూ అధికారులు పూలమాల వేసి అంజలి ఘటించారు. కార్యక్రమంలో ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్, ఓఎస్‌డీ వి.కృష్ణమోహన్, పాలక మండలి సభ్యురాలు ఆచార్య కె.దుర్గ కుమారి, ప్రిన్సిపాల్స్ ఆచార్య ఏ.నరసింహా రావు, జి.శశిభూషణ రావు, వి.విజయలక్ష్మి, ఆచార్య టి.పారోన్ రాజు, కె.బసవయ్య, ఎం.వి.ఆర్ రాజు, పి.ప్రేమానందం, పి.వెంకటేశ్వర్లు, చిట్టిబాబు, డి.ఏ నాయుడు, జి.వీరాజు, ఆచార్యులు, అధికారులు, పరిశోధకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అనకాపల్లి అభివృద్ధి కోసం ఉమ్మడి అభ్యర్థులను గెలిపించండి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి టిడిపి బిజెపి జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాజీ మంత్రి కొణతాల రామకృష్ణకు గ్లాస్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని, అలాగే అనకాపల్లి పార్లమెంటు అభ్యర్థిగా పోటీ చేస్తున్న రాజ్యసభ సభ్యులు సీఎం రమేష్‌ని కమలం గుర్తుకే ఓటు వేసి గెలిపించి అనకాపల్లి అభివృద్ధికి తోడ్పడాలని తెలుగుదేశం పార్టీ నేత పోలారపు త్రినాథ వార్డు ప్రజలను కోరారు. 82 వార్డులోని పూడిమడక రోడ్డు బొడ్డేడ వారి వీధి, మల్ల వారి వీధి పరిసర

ప్రాంతాల్లో తెలుగుదేశం జనసేన బిజెపి కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జనసేన భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రజల నుండి, మహిళల నుండి విశేష స్పందన లభించింది.

ఎలమంచిలి నియోజకవర్గంలో కలెక్టరు పర్యటన

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జిల్లా కలెక్టరు ఎలమంచిలి నియోజకవర్గంలో పర్యటించారు. ఎన్నికల సందర్భంగా అధికారులకు తగు ఆదేశాలిచ్చారు. ముందుగా ఎలమంచిలి పట్టంలో కోమటి వీధిలోపోలింగ్ కేంద్రం, సిటి పేటలో ఎపిసిపాఠశాలలోవున్న పోలింగ్ కేంద్రం పరిశీలించారు. అక్కడ మౌలిక వసతులు, ర్యాంప్ లను చూశారు. తరువాత కొక్కరాపల్లి గ్రామం ఎంపిపి పాఠశాలలో వున్న పోలింగ్ కేంద్రాన్ని, ఆతరువాత రాంబిల్లి మండలంలోని నారాయణపురం, మామిడివాడ, అప్పలరాయుడు పాలెం, పూడి కాలనీలలో గల పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. అనంతరం అచ్యుతాపురం మండల కేంద్రంలో జెడ్.పి.హెచ్. పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. పోలింగ్ ఏర్పాట్లు పక్కాగా వుండాలని, చిన్న పొరపాటుకు కూడా అవకాశం ఇవ్వొద్దని అధికారులను ఆదేశించారు. అన్ని శాఖల అధికార్లు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ పర్యటనలో ఎలమంచిలి నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి మనోరమ, మండల తాశీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

వైసిపికి మద్దతు తెలిపిన ఆటో యూనియన్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): శుక్రవారం విశాఖపట్నం కుమారి కల్యాణ మండపంలో జీవీఎంసీ కోఆప్షన్ మెంబర్ బెహరా భాస్కర రావు ఆధ్వర్యంలో 89, 90, 91, 92 వార్డులకు సంబంధించిన ఆటో యూనియన్ నాయకులుతో ఆత్మీయ సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా ఆడారి ఆనంద్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా విశాఖ ఎంపీ అభ్యర్థి డా॥ బొత్స రూపాన్సీ లక్ష్మికి, ఆడారి ఆనంద్ కుమార్‌కి పోటీచేస్తునందుకు వివిధ సంఘాల నాయకులు శుభాకాంక్షలు తెలియజేస్తు తమ మద్దతును తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, రాష్ట్ర, పార్లమెంట్, సిటీ నాయకులు, రాష్ట్ర మరియు బిసి

కార్పొరేషన్ చైర్మన్, డైరెక్టర్లు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, సభ్యులు, సంఘం నాయకులు, కమిటీ సభ్యులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ కార్యాలయంలో ఎన్నికల కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): సార్వత్రిక ఎన్నికలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్ నిబంధనలను అనుసరించి జిల్లాలో ఎన్నికల కమాండ్ కంట్రోల్ రూమ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టరు రవి పట్టన్‌శెట్టి తెలిపారు. ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని అందరికీ తెలియజేయడం, ఎన్నికలలో నిబంధనలను అతిక్రమించిన వారిపై తగిన చర్యలు తీసుకోవడం కొరకు ఈ కమాండ్ కంట్రోల్ రూమ్ పని చేస్తుందని చెప్పారు. దీనిలో ముఖ్యంగా తొమ్మిది విభాగాలుంటాయని మీడియా మానిటరింగ్, సోషల్ మీడియా మానిటరింగ్, కంప్లైంట్స్ మానిటరింగ్, కాల్ సెంటర్, కమ్యూనికేషన్ కంట్రోల్ రూమ్, ఎక్స్ సెన్షేచర్ మొనిటరింగ్, మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్, వాహనాల పర్యవేక్షణ (జపియస్ ట్రాకింగ్), వెబ్ కాస్టింగ్ విభాగాలుంటాయని చెప్పారు. జిల్లాలో జరిగే ఎన్నికల ప్రక్రియ మొత్తం ఇక్కడి నుండే గమనించవచ్చునారు. ఈ విభాగాలన్నింటికీ జిల్లా అధికారులు నేతృత్వం వహిస్తున్నట్లు చెప్పారు. వివిధ శాఖలలో ఉన్న నిపుణులైన సిబ్బందిని ఎంపికచేసి నియమించడం జరిగిందన్నారు. కమాండ్

కంట్రోల్ కేంద్రం ఇన్‌ఛార్జి పి.ప్రసాద్ కంట్రోల్ సెంటర్ గూర్చి వివరిస్తూ మీడియా మానిటరింగ్ సెంటర్‌లో పత్రికలు, టీవీ ఛానళ్లలో వచ్చే వార్తలు, స్క్రోలింగులు, ఇతర సమాచారం ఈ విభాగంలో రికార్డు చేయడం జరుగుతుందన్నారు. గుర్తించిన అంశాలను సంబంధిత పార్టీలు, అభ్యర్థుల పరంగా పొందుపరుస్తారని చెప్పారు. అలాగే సోషల్ మీడియా విభాగంలో యూట్యూబ్, వాట్సాప్, ట్విట్టర్, ఫేస్ బుక్, ఇన్స్టాగ్రామ్ మొదలైన వాటిలో వచ్చిన సమాచారాన్ని సేకరిస్తారన్నారు. ఫిర్యాదుల విభాగంలో సి విజిల్ యాప్ ద్వారా వచ్చిన ఫిర్యాదులు ఎన్నికల కమిషన్ సైట్‌లలో వచ్చిన లేదా నమోదైన ఫిర్యాదులను, వివిధ పత్రికలలో వచ్చిన ప్రతికూల వార్తలను గమనించి సంబంధిత రిటర్నింగ్ అధికారులకు పంపిస్తారన్నారు. గ్రీవెన్స్ కాల్ సెంటర్ లో టోల్ ఫ్రీ నం . 1950, లాండ్ లైన్ నం.08924 226599 నంబరుకు వచ్చిన ఫిర్యాదులను జరుగుతుందన్నారు. కమ్యూనికేషన్ కంట్రోల్ రూమ్‌లో పోలింగ్ ప్రక్రియను పరిశీలించి తగిన సమాచారాన్ని సేకరించి పంపిస్తారన్నారు. మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ విభాగంలో ఫ్లయింగ్ స్క్వాడ్ తీసిన వీడియోలను వీడియో వీవింగ్ టీమ్ పరిశీలించి ఎన్నికలలో పార్టీలు అభ్యర్థులు ఎన్నికల కోడ్ ను పాటిస్తున్నదీ లేనిదీ గమనించి తగిన చర్యలు చేపడతారని చెప్పారు. జి.పి.ఎస్. ట్రేసింగ్ ద్వారా వాహనాల గమనాన్ని పరిశీలించడం జరుగుతుందన్నారు. వాహనాల పర్యవేక్షణ విభాగంలో అవసరాల మేరకు వివిధ వాహనాలను అందించడం వెబ్ కాస్టింగ్ ద్వారా వివిధ చెక్ పోస్ట్‌ల వద్ద స్టాటిక్ సర్వేలెన్స్ టీమ్‌లు చేస్తున్న తనిఖీలను పరిశీలించడం జరుగుతుందని వివరించారు.

దళితుల అభ్యున్నతి కోసం పాటుపడిన మహానేత బాబుజగజీవన్ రామ్

వైసిపి అసెంబ్లీ అభ్యర్థి భరత్ కుమార్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): మండలం తుమ్మపాల మేజర్ పంచాయతీ ఇందిరా నగర్ లో బాబు జగజ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితుల అభ్యున్నతి కోసం పాటుపడిన మహానేత బాబు జగన్మోహన్ రామ్ అని కొనియాడారు. విలక్షణ వ్యవహార శైలి గల వ్యక్తి బాబు జగన్మోహన్ రామన్నారు. సమతా వాదిగా ఆయన పేరుగాంచారన్నారు. వైసిపి నాయకులు ఏపీ ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ అథారిటీ చైర్మన్ దంతులూరు దిలీప్ కుమార్, స్థానిక సర్పంచ్ తట్ట సింటారావు నాయుడు ఆధ్వర్యంలో స్థానిక ప్రజలను కలిసి ఓటును అభ్యర్థించారు. ప్రజా సంక్షేమ



పథకాలను కొనసాగించేలా అనకాపల్లి ఎంపీ బూడి ముత్యాల నాయుడు, ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ కుమార్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని దిలీప్ కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా యాతపేట వీధిలో సామాజిక భవనం వద్ద ప్రజలతో మమేకమయ్యారు. స్థానిక సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కారానికి తప్పనిసరిగా కృషి చేస్తానని మలసాల భరత్ కుమార్ హామీ ఇచ్చారు.

యాతపేటలో మలసాలకు మద్దతు

తుమ్మపాల ఇందిరానగర్, యాతపేట వీధిలో పలువురు పెద్దలతో స్థానిక యువతతో కలిసి అక్కడి సమస్యలపై చర్చించారు. రాబోయే ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఫ్యాను గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీ నివ్వాలని మలసాల భరత్ కుమార్ ప్రజలను కోరారు. కొత్తపేట వీధిలో గడవగడవకు తుమ్మపాల ప్రాంతంలో ఉన్న కొత్తపేట వీధి ప్రాంతంలో ప్రజల్ని వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మలసాల భరత్ కలిసి స్థానిక సమస్యలపై చర్చించారు. తుమ్మపాల మండలంలో కొత్తపేట వీధిలో పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మలసాల భరత్ కుమార్ విచ్చేసి దర్శించుకున్నారు.

బాబు జగ జీవన్ రామ్‌కు నివాళులర్పించిన కొణతాల

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక అరుంధతి నగర్‌లో బాబు జగ జీవన్ రామ్ 117వ జయంతి సందర్భంగా అరుంధతి నగర్ స్థానిక ప్రజలు ఏర్పాటు చేసిన జయంతి వేడుకలలో ముఖ్య అతిథులుగా ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి కొణతాల రామకృష్ణ, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ పాల్గొని బాబు జగ జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ జయంతి సందర్భంగా కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ దళిత కుటుంబంలో పుట్టి రాజకీయాల్లో 50 సంవత్సరాలు ఓటమి ఎరుగని నాయకుడిగా ఎన్నో అత్యున్నత పదవులు అలంకరించిన వ్యక్తి ఎవరైనా ఉన్నారు అంటే అది ఒక్క బాబు జగజ్జీవన్ రామ్ మాత్రమేనని, ఈయన చేసినటువంటి ఎన్నో ఉద్యమాలలో ఆహార ధాన్యాలు దిగుమతులు విషయంలో ఆనాడు గ్రీన్ రెవల్యూషన్ తీసుకువచ్చిన ఘనత ఒక్క బాబు జగన్ జీవన్ రామ్‌కే దక్కుతుందని అన్నారు. ఇలాగా ఆయన గురించి స్మరించుకుంటూ పోతే రోజులు సరిపోవని అన్నారు.

ఈ కార్యక్రమంలో కొణతాల జగ్గారావు నాయుడు, కొణతాల సంతోష అప్పారావు నాయుడు, మల్ల శ్రీను, దూలం గోపి, పెట్ల సత్యనారాయణ, పల్లెవెల్ల రవి, పెట్ల హేమ శంకర్, పెట్ల శ్రీనివాస్, పెట్ల మణిదీప్, అరుంధతి, నగర్ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఉమ్మడి అభ్యర్థుల గెలుపు కోసం 84వ వార్డులో మహిళా సంఘాల ప్రచారం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థులు అసెంబ్లీ అభ్యర్థిగా కొణతాల రామకృష్ణ, పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి సీఎం రమేష్‌ల విజయాన్ని కోరుతూ కొత్తూరు నర్సింగరావుపేట, సిరసపల్లి కొప్పాక గ్రామాల్లో వార్డు ఇన్చార్జ్ మాదం శెట్టి నీల బాబు ఆధ్వర్యంలో శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు కొణతాల రత్నకుమారి మహిళా సంఘ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. జగన్ రెడ్డి మహిళలకు ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదని మోసం చేస్తున్నారని అన్నారు. నాలుగో విడత ఆసరా పథకం ద్వారా రుణమాఫీ నేటికీ పొదుపు అకౌంట్లోకి రా లేదని జగన్ రెడ్డి చెప్పేదాకటే చేసేది ఒకటని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో రామకృష్ణ గుర్తు గ్లాస్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని, పార్లమెంట్ అభ్యర్థి గుర్తు సీఎం రమేష్ గుర్తు కమలం గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కొప్పాక సిరసపల్లి కొత్తూరు నర్సింగరావు పేటలో కూటమి తరపున మహిళా సంఘాల కమిటీలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వానపల్లి బాబురావు, బోయిన మురళి రాజు, గిరి సూరి ప్రసాద్ వల్లిమహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

విశాఖపట్నం మద్రాస్ విశ్వవిద్యాలయ ఉగాది పురస్కారాన్ని అందుకున్న డా॥ బూసి వెంకటస్వామి



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మద్రాస్ విశ్వవిద్యాలయ తెలుగు విభాగం ఆధ్వర్యంలో చెన్నైలోని మెరీనా ఆవరణలో రజతోత్సవ ప్రాంగణ సమావేశ మందిరంలో జరిగిన శ్రీ క్రోధి ఉగాది వేడుకలలో ఆంధ్ర విశ్వవిద్యాలయం తెలుగు విభాగ ఆచార్యులు డా॥ బూసి వెంకటస్వామి ఉగాది పురస్కారం అందుకున్నారు. తెలుగు శాఖాధిపతి ఆచార్య ఏస్తాలి శంకరరావు అధ్యక్షతన జరిగిన ఉగాది వేడుకలలో ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ సినీ గేయరచయిత భువన చంద్ర చేతుల మీదగా వెంకటస్వామి ఉగాది పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా భువనచంద్ర మాట్లాడుతూ తెలుగు భాష సాహిత్యాలకు సేవ చేయటం అందరికీ సాధ్యంకాదని అది కొద్ది మందికే సాధ్యమౌతుందని అటువంటి వారికే అవార్డులు రివార్డులు వరిస్తాయని డా బూసి వెంకటస్వామి ఆ కోవకు చెందినవారని కొనియాడారు. తెలుగు శాఖాధిపతి ఆచార్య ఏస్తాలి శంకరరావు డా బూసి వెంకటస్వామి సేవలను కొనియాడుతూ శాలువాతో సత్కరించి ప్రశంసాపత్రాన్ని చదివి వినిపించి పురస్కారం అందజేసారు. మద్రాస్ విశ్వవిద్యాలయం ఉగాది పురస్కారం అందుకున్న డా॥ బూసి వెంకటస్వామికి తెలుగు సాహిత్యాభిమానులు అభినందనలు తెలియజేసారు.

ఓటర్లకు ఇబ్బంది లేకుండా పోలింగ్ ప్రక్రియ నిర్వహించాలి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పోలింగ్ ప్రక్రియలో ఓటర్లకు ఎటువంటి ఇబ్బంది లేకుండా సజావుగా జరిగేలా తగిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టరు రవి పట్టన్ శెట్టి ఆర్వోలను ఆదేశించారు. కలెక్టరు కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతులతో పాటు వికలాంగులను ఆవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. పోస్టల్ బ్యాలట్లకు సంబంధించి ఎన్నికలలో పాల్గొనే సిబ్బందికి శిక్షణా కేంద్రాలవద్దే పోలింగ్ ఏర్పాటు చేయాలన్నారు. పోలింగ్ కేంద్రానికి రాలేని 85 సం.లు నిండిన సీనియర్ ఓటర్లు, దివ్యాంగ ఓటర్లకు ముందుగా 12డి ఫారం ఇచ్చి దరఖాస్తు చేయించాలన్నారు. ఒకసారి ధరఖాస్తు చేసిన తరువాత వారు ఇంటివద్దనే తప్పక ఓటు వేయవలసి వుంటుందన్నారు. సర్వీసు ఓటర్లు, ఎన్నికల సిబ్బందికి పోస్టల్ బ్యాలట్ తప్పక ఇవ్వాలన్నారు. పోలింగ్ కేంద్రాలకు వచ్చే వృద్ధులు, వికలాంగులకు వాహన సౌకర్యం కల్పించాలన్నారు. హోమ్ ఓటింగ్‌లో రహస్య వోటింగ్‌కు తగిన జాగ్రత్తలు చేపట్టాలన్నారు. స్ట్రాంగ్ రూమ్‌లు, డిస్ట్రిబ్యూటింగ్, కలెక్షన్, సిబ్బందికి చెల్లింపుల పద్ధ నిపుణులైన సిబ్బందిని నియమించాలన్నారు. ఏ విషయంలో ఎటువంటి తప్పుదొర్లకుండా క్షుణ్ణంగా పరిశీలించుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి బి.దయానిధి, అనకాపల్లి, నర్సీపట్నం ఆర్డీవోలు చిన్నికృష్ణ, జయరామ్, డిఎంఅండ్ హెచ్వో డాక్టర్ హేమంత్, ఆర్వోలు మనోరమ, గీతాంజలి, సత్యవాణి, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు డి.రామ్మూర్తి, తాశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ కార్యాలయంలో ఘనంగా జగ్జీవన్‌రాం జయంతి

బాబూ జగ్జీవన్‌రాం సేవల్ని కొనియాడిన మేయర్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): సామాజిక సేవాతత్పరుడు బాబూ జగ్జీవన్‌రాం జయంతి వేడుకలు శుక్రవారం విశాఖ జిల్లా వైసీపీ కార్యాలయంలో నేతలు ఘనంగా నిర్వహించారు. తొలుత జగ్జీవన్ రాం చిత్రపటానికి నేతలు పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మేయర్ గొలగాని హరి వెంకట కుమారి మాట్లాడుతూ బాబూ జగ్జీవన్‌రాం సేవలు ఈ దేశానికే ఆదర్శవంతమయ్యాయని, ఆయన్ను అంతా స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో రాజ్యసభ వైసీపీ సభ్యులు గొల్ల బాబూరావు, ఎమ్మెల్సీ వరుదు కల్యాణి, పార్టీ జిల్లా అధ్యక్షులు కోలా గురువులు సహా ఇతర విభాగాల నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. అనంతరం రాజ్యసభ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన గొల్ల బాబూరావును అక్కడి వారంతా ఘనంగా సత్కరించి అభినందించారు.

జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): భారత మాజీ ఉపప్రధాని డా.బాబూ జగజ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ ఆదేశాల మేరకు శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో బాబు జగజ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ బి.విజయభాస్కర్, పోలీస్ అధికారులు బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా ఈ సందర్భంగా అదనపు ఎస్పీ విజయ భాస్కర్ మాట్లాడుతూ నేటి తరానికి బాబూ జగ్జీవన్ రామ్ ఆదర్శనీయుడని, అణగారిన వర్గాలు వివక్షకు గురవుతున్న తరుణంలో సామాజిక న్యాయం, సమానత్వం కోసం నిస్వార్థ పోరాటాలతో ప్రజలలో చెరగని ముద్ర వేసుకున్నారని కొనియాడారు. అంటరానితనం వంటి అనేక సాంఘిక దురాచారాలను రూపుమాపటంలో తన వంతు కృషి చేశారన్నారు. భారత రాజ్యాంగంలో సామాజిక న్యాయం అనే అంశాన్ని పొందుపరచడంలో ప్రముఖ పాత్ర పోషించారని, స్వాతంత్ర్య సమరయోధుడిగా, మంచి ప్రజా నాయకుడిగా, రాజనీతిజ్ఞుడిగా, పరిపాలనదక్షుడిగా, మన్ననలు అందుకున్న మహనీయుని ఆదర్శాలను పాటిస్తూ సమ సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఎస్.బి డీఎస్పీ బి.అప్పారావు, ఇన్స్పెక్టర్ అప్పలనాయుడు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బాబు జగజ్జీవన్ రామ్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): బాబు జగ్జీవన్ రామ్ జయంతి పురస్కరించుకొని శుక్రవారం అరుంధతి నగర్‌లో ఉన్న జగ్జీవన్ రామ్ విగ్రహానికి తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు పట్టణ శాఖ అధ్యక్షులు డాక్టర్ కేకేవిఎ నారాయణరావు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నాగ జగదీష్ మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ స్వతంత్ర సమరయోధుడు, సంఘసంస్కర్త, రాజకీయవేత్త భారతదేశ ఉప ప్రధాని. వెనుకబడి వర్గాల నుండి వచ్చి అందరి మన్నలు పొందారని అన్నారు. 40 సంవత్సరాలు పాటు వివిధ మంత్రి పదవులు అలంకరించారని, వెనుకబడిన వర్గాల సమానత్వం కోసం ఆల్ ఇండియా డిప్రెసెడ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించి వారి హక్కుల కోసం పోరాడారని, తరువాత కాలంలో గ్రామీణ కార్మిక ఉద్యమాన్ని నిర్వహించారని అన్నారు. బాబు జగజీవన్ రామ్ ఆదర్శం తీసుకొని ఆ మహనీయుని ఆశయ సాధన కోసం మనమందరం పనిచేయాలని అన్నారు. నాగ జగదీష్ అన్నారు. ఈ కార్యక్రమంలో కొణతాల సంతోష్, అప్పారావు నాయుడు, కొణతాల అప్పలరాజు, బొడ్డేడ మురళి, బుద్ధ శ్రీనివాసరావు, మల్ల గణేష్, దొడ్డి జగదీష్, సాలాపు నాయుడు, కాండ్రేగుల సత్యనారాయణ, కాండ్రేగుల ఉమా, దాడి వేణు, విల్లూరి సత్తిబాబు, దొడ్డి జగదీష్, విల్లూరి రమణబాబు, మల్ల రామకృష్ణ, పెట్ల సత్యనారాయణ, పెట్ల పరదేశి నాయుడు, పెట్ల శ్రీను, పలివెల రవి, బుద్ధ లక్ష్మి అప్పారావు, పెట్ల నాగేశ్వరరావు, కొల్లి రాజు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బాబు జగజ్జీవన్ రావ్ జయంతి వేడుకలు

పరవాడ, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా మండల కేంద్రమైన పరవాడ ఎస్సీ కాలనీలో ప్రముఖ స్వతంత్ర సమరయోధుడు, భారత తొలి ఉప ప్రధాని, సమసమాజ స్థాపన కై కృషి చేసిన మహనీయుడు డాక్టర్ బాబు జగజీవన్ రాం జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. బాబు జగజీవన్ రాం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ 1908 ఏప్రిల్ 5న బీహార్ రాష్ట్రంలో జన్మించిన బాబు జగజీవన్ రావ్ 14 సంవత్సరాల వయసులోని కుల వివక్ష పై పోరాడారని గుర్తు చేశారు. తను చదివే పాఠశాలలో ముస్లిం, హిందూ, దళిత పానీ పేరుతో కొండలు ఏర్పాటు చేసి మంచినీళ్లు ఏర్పాటు చేయడానికి తీవ్రంగా వ్యతిరేకించి పోరాడి కొండల్ని బద్దలు కొట్టి కుల వ్యవస్థ లేకుండా మంచినీరులు అందరికీ సమానంగా అందేలా 14 సంవత్సరాల లోనే విజయం సాధించిన మహనీయుడు అన్నారు. అణగారిన వర్గాల సమస్యలపై పోరాడిన గొప్ప మహోన్నతుడు అన్నారు 50 సంవత్సరాల కేంద్ర పార్లమెంటులో 32 సంవత్సరాలు కేంద్రమంత్రిగా రెండుసార్లు ఉప ప్రధానిగా భారత మాత ముద్దుబిడ్డ బాబు జగజీవన్ రాం అని గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించి చిన్ననాటి కాలంలోనే తండ్రిని కోల్పోయిన విద్యను విడవకుండా చదువులో ప్రతిభను ఘనపరిచిన 19 సంవత్సరాల బెనారస్ యూనివర్సిటీలో చదువులో చేరి 1931 నుండి స్వాతంత్ర పోరాటంలోనూ ఉపనత్య గ్రామంలోని మహాత్మా గాంధీ చూపిన బాటలో పోరాడి జైలు శిక్ష పొందారు. 1936 నుండి 86 సంవత్సరాల వరకు భారత పార్లమెంట్లోనూ బీహార్ అసెంబ్లీలను అనేక పదవులు నిర్వహించారు. మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా ప్రజలంతా ఐక్యంగా ఉండాలని మతోన్మాద శక్తుల విధానాల నశించాలని పోరాడారని ఆయన ఆదర్శంగా తీసుకొని నేటి మనుధర్మ సిద్ధాంతాన్ని అమలు చేస్తున్న బిజెపి లాంటి పార్టీలకు బుద్ధి చెప్పాలని గని శెట్టి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు జె రాములక్ష్మి, ఎం కొండమ్మ, ఎం అనిత, కే హేమలత, జె సూకరాజు తదితరులు పాల్గొన్నారు.

సామాజిక ఫించన్లు గ్రామాల్లోకి వచ్చి ఇవ్వాలి

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): సామాజిక ఫించన్లు పంపిణీలో ఏప్రిల్ నెలలో ఇవ్వవలసిన ఫించన్ల లబ్ధిదారులు సచివాలయంకి వచ్చి తీసుకోవాలని సజ్జల రామకృష్ణా రెడ్డి సూచనలను టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా సూకరాజు తప్పుబట్టారు.

ప్రతిపక్ష పార్టీలపై నిందలు మోపడానికే ఇలాంటి నిర్ణయం తీసుకున్నారని అన్నారు. వైకాపా ప్రభుత్వం రాకముందు కూడా సామాజిక ఫించన్లను మున్సిపల్ సిబ్బంది గ్రామాల్లోకి వచ్చి ఇచ్చేవారని అన్నారు. అలాంటిది ఇప్పుడు మున్సిపల్ సిబ్బందితో పాటు అదనంగా సచివాలయ సిబ్బంది ఉన్నా ఎందుకు లబ్ధిదారులను సచివాలయంకి రమ్మంటున్నారని ప్రశ్నించారు. ఫించన్లు పంపిణీలో ప్రతిపక్ష పార్టీలు అడ్డుపడుతున్నారని ఆరోపణలు చేయడానికే ఇలాంటి నీచత్వ నిర్ణయానికి పాల్పడుతున్నారని అన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున రాష్ట్రంలో ఉండే వాలంటీర్లు వారి విధులకు దూరంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల కమీషన్ ఆంక్షలు పెడితే ఆ నెపం ఇతర పార్టీలపై పెట్టడం సరికాదని అన్నారు. ఇలాంటి చౌకబారు రాజకీయాలు వైకాపా నాయకులు మానుకోవాలని హితవు పలికారు. మున్సిపల్ సిబ్బంది, సచివాలయం సిబ్బంది ఇంతమంది ఉండగా ఈ రెండు మాసాలు గ్రామాల్లోకి వచ్చి ఆయా శాఖల సిబ్బంది ఫించన్లు పంపిణీ చేయలేరా? అని ప్రశ్నించారు. అధికారులు ఈ విషయమై ఆలోచన చేయాలని సూచించారు. బడుగు బలహీన వర్గాలకు అండగా ఉండేది తెలుగుదేశం పార్టీయేనని అన్నారు. పేదలకు ఫించన్ సౌకర్యం కల్పించిందే టిడిపి అని చెప్పారు. 2014కి ముందు కేవలం 200 రూపాయలు ఉన్న ఫించన్‌ను తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత 10 రెట్లు పెంచి 2000 రూపాయలు చేసిన ఘనత టిడిపి దేనని అన్నారు. అధికారంలోకి వస్తే 3000 రూపాయలు చేస్తామని వైకాపా హామీ ఇచ్చి సంవత్సరానికి 250 రూపాయలు పెంచి ఎన్నికలకు ముందు 3000 చేసి ఫించన్ లబ్ధిదారులను మోసం చేసిన పార్టీ వైకాపాదేనని, ఇది రాష్ట్రంలో ఉండే ప్రతీ ఒక్కరికి తెలుసని గంటా సూకరాజు అన్నారు.

'జగన్‌ని ఓడించే స్థాయికి ఎదిగా'

భీమవరం: తెదేపా, జనసేన, భాజపా కూటమి అభ్యర్థి పులవర్తి రామాంజనేయులును గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, ఆయనకు నా పూర్తి మద్దతు ఉంటుందని ఎంపీ రఘురామకృష్ణ రాజు అన్నారు. భీమవరంలో గురువారం జరిగిన క్షత్రియ ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అధికార పార్టీ వల్ల భీమవరంలోనే కాదు, రాష్ట్రం మొత్తమ్మీద అభివృద్ధి కుంటుపడిందన్నారు. అన్యాయాన్ని ఎదురించినందుకు ఎన్నో కేసులు మోపి వ్యక్తిగతంగా వేధించారని, అధికార పార్టీలో ప్రతిపక్ష పాత్ర పోషించానని పేర్కొన్నారు. తనను నియోజకవర్గం నుంచి శాశ్వతంగా దూరం చేసేందుకు కుట్రలు జరుగుతున్నాయని, కానీ ఎప్పటికీ ప్రజల పక్కనే నిలుస్తానన్నారు. ఎంతో మంది ఎన్నో సలహాలిస్తున్నారని, కానీ జగన్‌మోహన్‌రెడ్డిని ఓడించే స్థాయికి ఎదిగానన్నారు. రాష్ట్రంలో ఎక్కడి నుంచి పోటీచేసినా గెలిచే సత్తా ఉందని, కూటమి అభ్యర్థిగా పోటీ చేయడమే తన ఆశయమన్నారు. టికెట్ వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. భాజపా నరసాపురం ఎంపీ అభ్యర్థి శ్రీనివాసవర్మ, జనసేన జిల్లా అధ్యక్షుడు గోవిందరావు, ముదునూరి సూర్యనారాయణరాజు, వేగేశ్న కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

పవన్ వారాహి యాత్రను విజయవంతం చేయండి

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా యలమంచిలి నియోజకవర్గములో అచ్యుతాపురం లో ఈ నెల 8వ తేదీన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేపట్టబోయే వారాహి యాత్రను విజయవంతం చేయాలని ఎన్డియే కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి సుందరపు విజయ్ కుమార్, టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వర రావులు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం లాలం కోడూరు గ్రామంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ తొలుత ఈ నెల 6వ తేదీన జరగాల్సిన జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఎన్నికల ప్రచార వారాహి యాత్ర ఆయనకు తీవ్ర జ్వరం రావడంతో వాయిదా పడిందన్నారు. ఈ యాత్రను నియోజక వర్గములో గల అచ్యుతాపురం జంక్షన్‌లో వారాహి వాహనం నుంచి ఎన్నికల ప్రచారం చేస్తారు కనుక నాలుగు మండలాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రతి ఒక్కరూ అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. తదుపరి టిడిపి ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ వారాహి యాత్రకు ప్రతీ ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలన్నారు. ఆ యాత్ర విజయంతోనే ఎన్డియే కూటమి అభ్యర్థి సుందరపు విజయ్ కుమార్ గలుపు కూడా తద్యమన్నారు. ఈ యాత్రలో బిజెపి నేత, అనకాపల్లి పార్లమెంట్ అభ్యర్థి సీఎం రమేష్ కూడా పాల్గొననున్నారని అనకాపల్లి జిల్లాలో ఇప్పటి వరకు బిజెపి అంటే పెద్దగా ప్రభావం ఉండేది కాదని కానీ పార్లమెంట్ అభ్యర్థిగా సీఎం రమేష్‌ను ప్రకటించినప్పటి నుంచి జిల్లా అంతా బిజెపి హవా కొనసాగుతున్నాదన్నారు. కేంద్ర నాయకులలో సీఎం రమేష్ సన్నిహితంగా ఉన్నందున ఆయనను ఎంపీగా గెలిపించుకుంటే మన నియోజకవర్గంలో అభివృద్ధి ఎక్కువగా జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి విశాఖ మాజీ జెడ్పి చైర్ పర్సన్ లాలం భవానీ భాస్కర్, రాంబిల్లి జనసేన పార్టీ ఇంచార్జ్ బయలుపూడి రామదాసు, అధ్యక్షులు పప్పల నూకన్నదొర, ద్వారపు రెడ్డి బాబ్జి, టిడిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు, మాజీ జెడ్పిటిసీ సభ్యులు జనపురెడ్డి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

యువత బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు కృషి చేయాలి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్వాతంత్ర సమరయోధుడు, సంఘసంస్కర్త, తన పరిపాలన దక్షతతో అఖండ భారతావనికి విశేష సేవలు అందించిన డా.బాబు జగ్జీవన్‌రామ్ 116వ జయంతి సందర్భంగా నగర కమిషనర్ కార్యాలయం నందు పోలీసు ఉన్నతాధికారులతో కలిసి ఆయన చిత్ర పటానికి అడిషనల్ డి.జి.పి, కమిషనర్ ఆఫ్ పోలీస్ అడిషనల్ జిల్లా మెజిస్ట్రేట్ ఏ.రవి శంకర్, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బాబూజి గురించి సీపీ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు, సమసమాజ స్థాపనకు కృషిచేసిన, సామాజిక సమానత్వ పోరాట యోధుడు, మొదటి దళిత ఉప ప్రధాని, భారతదేశ హరిత విప్లవ నాయకుడు, అణగారిన వర్గాల అభ్యున్నతికి పోరాడిన యోధుడు బాబూ జగ్జీవన్ రామ్ అని అన్నారు. ఆయన నడిచిన బాట, ఆయన అనుసరించిన ఆదర్శాలు, చూపిన సంస్కరణ మార్గాలనూ గుర్తుచేసుకుంటూ ఆయన జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర పోలీసు ఉన్నతాధికారులు, ఆర్మడ్ రిజర్వ్ అధికారులు, నగర పోలీసు సిబ్బంది పాల్గొని నివాళులు అర్పించారు.

భారతదేశ ముద్దుబిడ్డ బాబు జగ్జీవన్ రామ్

ఎంపీ సత్యవతి, ఎమ్మెల్యే అభ్యర్థి భరత్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి గవరపాలెం అరుంధతి నగర్‌లో డాక్టర్ బాబు జగజీవన్ రామ్ జయంతి వేడుకలు అనకాపల్లి వైఎస్ఆర్సిపి నాయకులు ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అనకాపల్లి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ కుమార్, అనకాపల్లి ఎంపీ డాక్టర్ బిశెట్టి సత్యవతి పాల్గొని డాక్టర్ బాబు జగజీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అనకాపల్లి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ కుమార్, ఎంపీ డాక్టర్ బిశెట్టి సత్యవతి మాట్లాడుతూ భారతదేశ ముద్దుబిడ్డ భారతదేశ ఉప ప్రధానిగా దేశానికి విశేష సేవలు అందించిన స్వతంత్ర సమరయోధులు బాబు జగజీవన్ రామ్ జయంతి వేడుకలు వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించామని అన్నారు. ప్రపంచంలోనే 50 సంవత్సరాలు సుదీర్ఘ పార్లమెంటుకు ప్రాతినిధ్యం వహించిన ఏకైక నాయకుడు జగజ్జవన్ రామ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పీలా రాంబాబు, కొణతాల భాస్కరరావు, మందపాటి జానకిరామరాజు, కొణతాల మురళీకృష్ణ, జాజుల రమేష్, గొల్లవిల్లి శ్రీనివాస్, డాక్టర్ కాంబ్రేగుల యశ్వంత్, పలక రవి, ఆళ్ల నాగేశ్వరరావు, వేగి త్రినాథ్, దాడి నారాయణరావు, పెట్ల నాగేశ్వరరావు, పరదేశి నాయుడు, హేమ శంకర్, రాజు శంకర్, విశ్వేశ్వరరావు, సన్యాసిరావు, మరియు అరుంధతి నగర్ నాయకులు పాల్గొన్నారు.

ఆంధ్ర ప్రదేశ్ రాజధాని విశాఖ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రాజధాని విశాఖ అని ప్రజా శాంతి పార్టీ అధ్యక్షుడు డాక్టర్ కే ఏ పాల్ పేర్కొన్నారు. ఆయన రైల్వే న్యూ కాలనీలో గల పార్టీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడారు. విశాఖను రాజధానిగా ప్రకటిస్తున్నాను అన్నారు. తాను విశాఖ వాసిని అని గుర్తు చేశారు. వైస్సార్, చంద్ర బాబు నాయుడు ఉత్తరాంధ్రను నిర్లక్ష్యం చేశారు. రుషికొండలో కొండ మాయం చేశారు అని ఎద్దేవా చేశారు. తాను విశాఖ ఎం పి గా గెలిస్తే, విశాఖను అభివృద్ధి చేసి చూపిస్తాను అన్నారు. ఉత్తమ పర్యాటక నగరంగా అభివృద్ధి చేస్తాం అని పేర్కొన్నారు.

విశాఖను డ్రగ్స్ సిటీగా మార్చారు. డ్రగ్స్ సరఫరా చేసింది మీరంటే మీరే అని టీడీపీ, వైసీపీ పరస్పరం ఆరోపణలు చేసుకున్నాయి.

స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేస్తున్నారు అని మండి పడ్డారు. సి ఎం జగన్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాసిన ఉత్తరానికి ప్రధాని మోడీ బదులు ఇవ్వలేదు. నాలుగు కేసులు వున్నాయి. విశాఖకు చెందిన ధన లక్ష్మి, అప్పారావు కుటుంబాలు భూములు ఇచ్చారు. స్టీల్ ప్లాంట్ విలువ రూ.8 లక్షల కోట్లు అయితే 8 వేల కోట్లకు అమ్ముతున్నారు. 33 వేల ఎకరాల్లో 19,200 ఎకరాలు మాత్రమే మిగిలాయి. ఇంకా 8,500 ఉద్యోగాలు భర్తీ చేయలేదు. స్టీల్ ప్లాంట్ 8 లక్షల కోట్ల రూపాయల సమ్మేలలో ఉంది. విశాఖలో పోలీసులు చట్ట విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు అని ఎన్నికల సంఘంకి ఫిర్యాదు చేశాను అన్నారు. మీడియా సమావేశంలో పార్టీ నాయకులు యేసు పాదం, జల్లకర్ర రవి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ బాబు జగజ్జీవన్ రావు జయంతి వేడుకలు

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): దేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగజ్జవన్ రాం జయంతి వేడుకలను నియోజకవర్గ కేంద్రమైన యలమంచిలి తాశీల్దార్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎఐబి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఈఆర్ఓ కె.మనోరమ, తాశీల్దార్ ఆర్. అప్పలరాజులు, డాక్టర్ బాబు జగజ్జవన్ రాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కార్యలయ సిబ్బంది పాల్గొన్నారు.

కార్మిక, శ్రామిక, కర్షక, కమ్మరి, కుమ్మరి, వడ్రంగి, వర్తక వాణిజ్య, విద్యా, వైద్య, వర్గం లు జోగన్నకి తోడుగా నిలవాలి

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి మళ్లీ ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డికి మరో అవకాశం కల్పించి అఖండ మెజారిటీతో గెలిపించ ప్రార్థన ఎమ్మెల్యే అలజంగి జోగారావు పార్వతీపురం పురపాలక సంఘం 26 మరియు 27వ వార్డులలో గడప గడపకు ఎన్నికల ప్రచారం చేపట్టిన ఎమ్మెల్యే అభ్యర్థి అలజంగి జోగారావు ప్రజల వద్దనుంచి పెద్దయెత్తున ఆశీర్వాదం స్వీకరణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రియతమ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గత 58 నెలల పరిపాలన కాలంలో అన్ని వర్గాలకు కూడా న్యాయం చేస్తూ అర్హత గల ప్రతి ఒక్కరిని కూడా ప్రభుత్వం ఆదుకుంటూ అభివృద్ధి, సంక్షేమం రెండు కూడా ప్రధాని అంశాలుగా చేసుకుని రాష్ట్రంలో సుపరిపాలన సాగించిన ప్రియతమ నాయకుడు వైయస్ జగన్మోహన్ రెడ్డిని గెలిపించేందుకు మళ్ళీ ప్రజలు అంతా సిద్ధంగా ఉన్న నేపథ్యంలో పార్వతిపురం నియోజకవర్గం నుంచి స్థానిక శాసనసభ్యులు అలజంగి జాగారావుకి మళ్ళీ ఎమ్మెల్యే అభ్యర్థిగా రెండవ సారి అధిష్ఠానం టికెట్ కేటాయించిన శుభసందర్భంగా యావత్ నియోజకవర్గ ప్రజానీకం అందరూ కూడా చాలా సంతోషం వ్యక్తం చేయడమే కాకుండా తమ అభిమాన నాయకుడికి తామంతా వెంట ఉన్నామని సంకేతాలు, మద్దతును బహిరంగంగానే ప్రకటించడమే కాకుండా తమ ఎమ్మెల్యేను మళ్లీ భారీ మెజారిటీతో గెలిపించి జగన్నకు కానుకగా ఇచ్చి ఆయన్ను ముఖ్య మంత్రిగా చేసుకుంటామని ఆశాభావం వ్యక్తం చేయడం జరుగుతుంది. 2024 సాధారణ ఎన్నికల సమరంలో పార్వతీపురం నియోజకవర్గం వైసీపీ అడ్డగా ఇప్పటికే మారగా మునుముందు కూడా ఎదురులేని పార్టీగా అవతరించేందుకు అవసరమైన ప్రతి చర్యను, ప్రతి అవకాశాన్ని వదిలి పెట్టకుండా, ప్రతి నిమిషాన్ని కూడా విడిచి పెట్టకుండా రెండు చేతులారా కష్టపడుతూ ఇటు పార్టీ కేడర్‌ను అటు ప్రజలను సమన్వయం చేసుకుంటూ క్రింది స్థాయి వరకు పార్టీని తీసుకు వెళ్తూ అహర్నిశలు శ్రమిస్తున్నారు స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు. ఈ క్రమంలో మే 13వ తారీఖున జరగనున్న సాధారణ ఎన్నికల పోలింగ్‌కు ఇంకా మరికొన్ని వారాలు మాత్రమే సమయం ఉండడంతో ఏ ఒక్క అవకాశాన్ని కూడా విడిచిపెట్ట కూడదనే నదుద్దేశంతో నియోజక వర్గంలో వరుస పర్యటనలు చేపట్టి ప్రతి ఓటర్లు వారి గడప వద్దనే కలుసుకుని ప్రజా ప్రభుత్వానికి మళ్లీ ప్రజల ఆశీస్సులు అందజేయాలని కోరుతూ వరుస ప్రచార కార్యక్రమాలు చేపడుతూ ప్రజాక్షేత్రంలో ప్రతి గడపను రెండు మూడు సార్లు చుట్టుముట్టిన ఘనత ఎమ్మెల్యే అలజంగి జోగారావుకి మాత్రమే దక్కుతుందని రాజకీయ విశ్లేషకులు ఇప్పటికే చెబుతుండటం ఇది ఒక సాధారణ అంశం కాదు అని ప్రజలు అంతా భావిస్తున్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా నేడు పార్వతీపురం పురపాలక సంఘం 26 మరియు 27వ వార్డులు ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు కలిసి గడపగడపకు వెళ్లి ప్రజలను కలుసుకొని మే 13వ తారీఖున జరగనున్న సాధారణ ఎన్నికల్లో తమ అమూల్యమైన ఓటుమాత్రను ఫ్యాను గుర్తుపై వేసి జగనన్నను ఆశీర్వదించాలని ఆయన ఎమ్మెల్యే అభ్యర్థిగా రెండవసారి పోటీ చేయుచున్న తనను కూడా గెలిపించి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే అలజంగి జోగారావు కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రతీ గడప వద్దన కూడా ప్రజలు సానుకూలంగా స్పందించి ఎమ్మెల్యే ను ఆశీర్వదించి మళ్లీ తమ మద్దతు మీకే ఉంటుంది అని తెలుపుతూ మాట ఇవ్వడం కూడా జరిగినది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు పార్టీ పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ పార్టీ ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్, వైస్ చైర్మన్ యిండుపూరు గున్నేశ్వరరావు, స్థానిక వార్డు కన్వీనర్ రెడ్డి మాధవి, రవికుమార్, జెసిఎస్ కన్వీనర్ గొర్లి మాధవరావు, కౌన్సిలర్ సభ్యులు మజ్జి శశికర్, కోరాడ శ్రీనివాసరావు (నాని), సువ్వాడ లావణ్య, రణభేరి చిన్నం నాయుడు, నిమ్మకాయల సుధీర్ కుమార్, ఎడ్ల త్రినాథ, బొళ్ళ ఆనంద్, జే దివ్య, పి జయంతి, నేతాజి, తాడ్డి శంకరరావు, కో అప్పన్ సభ్యులు మేరువ వెంకట్రావు, గంట క్రాంతి కుమార్, స్టేట్ డైరెక్టర్లు మజ్జి నాగమణి, చెవిటి వెంకటరమణ, సీనియర్ నాయకులు ఎస్వీఎస్ఎన్ రెడ్డి, మజ్జి సన్యాసి నాయుడు, బత్తుల శ్రీనివాసరావు, సచివాలయం కన్వీనర్లు ఆల్లి విజయలక్ష్మి, జి గాయత్రి, బత్తుల నాగేష్, ఎస్ చంద్ర, బి సామల లలిత, కోమటి వెను కుమారి, గోళ్ళు పద్మజ, మరడాన తవిటి నాయుడు, చందాన ఆనంద్, బొంగు సురేష్, సువ్వాడ శ్రీనివాసరావు, నాగరాజు, ఎస్ చంద్ర, జగన్నాధం టెంపుల్ చైర్మన్ పాలవలస శ్రీనివాసరావు, జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షులు ఎస్ శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ సిద్ధ జగన్నాథ రావు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, గృహ సారథులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

Sugar Free
Fitearly | సడిపయస్సులకు దివ్య శక్తి ఫిట్ ఎర్లీ | थकावट से सत्वर उपसमन फिट एर्ली

వివిధ వృత్తి, ఉద్యోగాలలో అలసటకు లోనై నీరసించి పోతున్నారా?

మందులు మింగలేక, చక్కెరతో కూడిన ఎనర్జీ బూస్టర్లు సేవించలేకపోతున్నారా?

దిగులు చెందకండి.

"ఫిట్ ఎర్లీ" మిమ్మల్ని నిరంతరం శక్తివంతం గాను, ఉత్సాహవంతంగాను ఉంచుతుంది.

సోయప్రోటీన్, వే ప్రోటీన్, బ్రాహ్మి, హరితకి, సీ భక్తారన్, శొంఠి, తులసి, అశ్వగంధ

తదితర హిమాలయముల నుండి సేకరించిన విశిష్ట వన మూలిక సమ్మిళితమైన "ఫిట్ ఎర్లి" విశిష్టానుభవం గల పరిశోధకులచే రూపొందించబడింది. అంతేకాక ప్రఖ్యాత వైద్యరంగ పరిశోధన శాలలో అన్ని విధములుగా పరీక్షించబడి సంతృప్తి కరమైన ఫలితాలను ప్రకటించు కోబడిన ఉపాహారం

ఆంధ్రప్రదేశ్‌లో డీలర్‌షిప్ వివరాలకు సంప్రదించండి
ఎస్.వీరభద్రరావు : సెల్: 8247526179
ఈ-మెయిల్: surampudi43@gmail.com

HERBINDO LABS PRIVATE LIMITED
HEALTH AND HAPPINESS
Compli

HERBINDO LABS PVT LTD.
2-2-642/1/1/1A, Sadguru Krupa, Street No 16, Amberpet, Hyderabad - 500013, Telangana, India
E-Mail: herbindolabs@gmail.com
Mob: +91 9704885252
GSTN: 36AAECH6684G1ZA
CIN: U24100TG2018PTC127052

లాలం కుటుంబానికి నేను అండగా ఉంటా : సీఎం రమేష్

భావోద్వేగానికి గురై కన్నీటి పర్యంతమైన రమేష్

రాంబిల్లి, (విశాఖ సమాచారమ్): తన చిరకాల స్నేహితుడు లేదన్న వార్త తెలుసుకుని ఎంతో భావవద్ధానని సీఎం రమేష్ అన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా అనకాపల్లి పార్లమెంట్ సిగ్నెంట్‌లో గత కొన్ని రోజులుగా పర్యటిస్తున్న బీజేపీ టీడీపీ జనసేన ఉమ్మడి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ శుక్రవారం యలమంచిలి నియోజకవర్గం రాంబిల్లి మండలం లాలంకోడూరు గ్రామంలో తన స్నేహితుడు, మాజీ జిల్లాపరిషత్ చైర్మన్ లాలం భవానీ భాస్కర్ ఇంటికి వచ్చి లాలం భాస్కరరావు చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీఎం రమేష్ మాట్లాడుతూ ఆయనకు లాలం భాస్కర్ రావుతో ఉన్న స్నేహ సంబంధాన్ని గుర్తు చేసుకుంటూ వారు కలిసినప్పుడు అనేక సందర్భాలలో తన ఇంటికి రమ్మన్నారని అప్పుడు రాలేక పోయానని కానీ ఇప్పుడు ఇలా వచ్చి ఆయన చిత్రపటానికి నివాళి అర్పించడం బాధగా ఉందంటూ కన్నీటి పర్యంత మయ్యారు. భాస్కరరావు, గంటా శ్రీనివాసరావు, ఆయన అమెరికా వెళ్ళినప్పుడు సుమారు 20 రోజుల పాటూ కలిసి అమెరికాలో పర్యటించామని ఎప్పుడూ గ్రామాభివృద్ధి గురించి చర్చించుకునే వాళ్ళమన్నారు. ఆయనను ఆనకాపల్లి పార్లమెంట్ అభ్యర్థిగా ప్రకటించినందుకు భాస్కరరావు సజీవంగా ఉన్నట్లైతే తన సొంత మనిషిలా పార్లమెంట్ సీగ్మెంట్‌లో ఆశీర్వదించి మద్దతు ఇచ్చేవారన్నారు. ఆయనకు భాస్కర రావుతో ఉన్న స్నేహ సంబంధం వలన లాలం కుటుంబానికి ఎప్పుడూ వెన్నంటు ఉండటంతో పాటుగా ఇక్కడి ప్రజలకు కూడా అందుబాటులో ఉంటానని, రాజకీయాలలో తనను కూడా భాస్కర్ రావు గానే భావిస్తూ ఈ ప్రాంత ప్రజలు తన గెలుపునకు వారి సహాయ సహకారాన్ని అందించాలన్నారు. అనంతరం లాలం భాస్కర్‌రావు కుటుంబ సభ్యులను, టిడిపి జనసేన నాయకులను సీఎం రమేష్‌కు లాలం భవాని పరిచయం చేసారు. ఈ కార్యక్రమంలో లాలం భవాని భాస్కర్, లాలం ప్రసాద రావు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శులు రాజాన రమేష్, దూళి రంగ నాయకులు, రాంబిల్లి మండల టీడీపీ అధ్యక్షులు వసంతవాడ దిన్ బాబు, జనసేన అధ్యక్షులు పప్పల నూకన్న దొర, లాలం చందు, తదితరులు పాల్గొన్నారు.

బిజేపీ మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలుగా లకే స్వాతి నియామకం

పాడేరు, (విశాఖ సమాచారమ్): పాడేరు మండలం లగిసవల్లి పంచాయతీ లగిసవల్లి గ్రామ నివాసి లకే స్వాతిని (బి టెక్, ఎంబీఏ) బీజేపీ రాష్ట్ర మహిళా మోర్చా సభ్యురాలిగా నియామకం చేసినట్టు శుక్రవారం ఆమె ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు అరకు పార్లమెంట్ ఇంచార్జి నుంచి ప్రకటన వచ్చినట్టు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఆమె పత్రికలలో మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో ఉన్నత చదువులు చదువుకున్న తనకు బీజేపీ పార్టీలో ప్రజలకు సేవ చెయ్యడానికి బీజేపీ అధిష్ఠానం తనకు అవకాశాలు ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని నాకు బీజేపీలో అవకాశం ఇచ్చిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలుకు, జిల్లా నాయకులు కృతజ్ఞతలు తెలిపారు, ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ప్రజా పరిపాలన చూసి తాను బిజేపీలో చేరానని భారత దేశం అభివృద్ధి పథంలో నేడు ఉండడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాలన పై ప్రపంచ దేశాల సైతం భారత దేశానికి నేడు మద్దతు ఇస్తున్నాయి అని ఆమె అన్నారు. భారత దేశంలో అత్యున్నత స్థాయి పదవి రాష్ట్రపతిగా ఒక గిరిజన మహిళకు ఇవ్వడం మనదేశంలో మహిళలు ప్రధాన మంత్రిని మరిపారి ప్రధానిని చెయ్య డానికి మద్దతు ఇవ్వాలనీ, రాబోయే ఎన్నికల్లో బీజేపీకి అరకు పార్లమెంట్, పాడేరు, అరకువేలి అసెంబ్లీలో ప్రతీ గిరిజన మహిళా కమలం గుర్తుకు వోటు వేయాలని ఆమె కోరారు.

35వ వార్డులో జగ్జీవన్‌రాం జయంతి వేడుకలు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): శుక్రవారం సంఘ సంస్కర్త బాబు జగ్జీవన్‌రాం ప్రముఖ సంఘ సంస్కర్త స్వతంత్ర సమరయోధులు బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి బాబు జగజీవన్ రాం జయంతి వేడుకలు అంబరాన్ని అంటే సంబరాలతో విశాఖ దక్షిణ నియోజకవర్గం 35వ వార్డు కార్పొరేటర్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దక్షిణ నియోజకవర్గ నాయకులు సీతంరాజు సుధాకర్, 29వ వార్డు కార్పొరేటర్ ఉరుకుటి నారాయణరావు, ముఖ్య అతిథులుగా విచ్చేసి వారి చేతుల మీదుగా ఆ మహనీయునికి పూల దండలు వేసి ఘనమైన నివాళులు అర్పించి ఈరోజు మనం అనుభవిస్తున్న ఈ స్వేచ్ఛ స్వతంత్రాన్ని మన భవిష్యత్తు కోసం బంగారు బాటలు వేసిన ఆ మహనీయుని అడుగుజాడల్లో మన అందరము నడుచుకోవాలని అన్నారు. కార్యక్రమంలో 35 వార్డు నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

రండి! దర్శించండి!! తరించండి!!!

శ్రీ దత్తాత్రేయ స్వామి మందిరం

మొగలిచెర్ల - నెల్లూరు జిల్లా

లింగసముద్రం మండలం, మొగలిచెర్ల గ్రామము లో సిద్ధిపొందిన అవధూత

శ్రీదత్తాత్రేయస్వామి వారి మాలధారణ

(మండలదీక్ష)

2024 ఏప్రిల్ నెల 1,2,3 తేదిలలో మండల దీక్ష మరియు అర్ధ మండల దీక్ష 2024 ఏప్రిల్ నెల 21, 22 తేదిలలో శ్రీ దత్తాత్రేయ స్వామి మందిరము వద్ద ఇవ్వబడును.

భక్తులెల్లరు శ్రీ దత్తాత్రేయ స్వామి మండల దీక్ష తీసుకొని శ్రీస్వామివారి కృపకు పాత్రులు కాగలరు.

కలశ మహోత్సవం మే నెల 18 వతేది శనివారం జరుగును. మే నెల 19 ఆదివారం రాత్రి కి శ్రీదత్తాత్రేయ స్వామి వారి తిరునాళ్ళ సందర్భంగా దత్తదీక్ష స్వాములచే పిండలిభజన అగ్నిగుండ ప్రవేశం మరియు దీక్ష విరమణ జరుగును.

గమనిక : మండలదీక్ష తీసుకొను భక్తులకు దీక్షమాలలు శ్రీదత్తాత్రేయ స్వామి వారి సమాధి వద్ద పూజచేసిన పిదప ఆ మాలలచే దీక్ష ఇవ్వబడును.

వివరములకు : వ్యవస్థాపక ధర్మకర్త , శ్రీదత్తాత్రేయ స్వామి మందిరము

99 08 97 36 99 99 48 74 28 65

ఘనంగా శ్రీ శ్రీ దుర్గమాంబ ఆలయం ప్రారంభోత్సవం

పరవాడ, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా పరవాడ మండలం వెన్నెల పాలెం పంచాయితీలో శ్రీశ్రీశ్రీ దుర్గమాంబ అమ్మవారి ఆలయం ప్రారంభోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ పాల్గొని అమ్మవారి దర్శనం చేసుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన భారీ అన్న సమారాధన ప్రారంభించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. గ్రామానికి విచ్చేసిన సందర్భంగా సర్పంచ్ వెన్నెల అప్పారావు, మండల జె సి ఎస్ కన్వీనర్ వెన్నెల సన్యాసిరావు స్వాగతం పలికి, శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మవారి చల్లని చూపులు ఈ ప్రాంత ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని, సుభిక్షంగా ఆనందంగా ఉండేలా చూడాలని అమ్మవారిని కోరుకున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మి శ్రీనివాస్ రావు, వైసిపి నాయకులు గండి రవి, మాజీ ఆర్ఇసిఎస్ చైర్మన్ చల్ల కనకరావు, వైసిపి నాయకులు వెన్నెల సింహాద్రి, పైల సత్యనారాయణ (బొబ్బిలి), మల్లు నాయుడుపాలెం సర్పంచ్ బోని నాయుడు, ఎడ్ల నాయుడు, దాడి ఉమా, మానవరపు ముత్యాల నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

మందలించినందుకు మర్డర్ చేశారు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఎవరైనా అల్లరి చేస్తే నచ్చ చెప్పడం మన బాధ్యత. ఇంట్లో వాళ్ళైతే మాట వినకపోతే ఓ దెబ్బ కొడతాం. బయట వాళైతే మందలించి సత్ప్రవర్తనతో ఉండాలని సూచిస్తాము. కానీ అలా మందలించడమే అయన చేసిన పాపం. కక్ష పెంచుకున్న ఆ కుర్రాళ్ళు దారుణానికి ఒడిగట్టారు. బుద్ధిగా చదువుకోమన్నందుకు నిప్పుపెట్టి చంపేశారు. విశాఖలో జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పార్వతీపురం మన్యం జిల్లా బత్తిలి గ్రామానికి చెందిన చెప్పలా నాగభూషణం అలియాస్ జాన్ ఉపాధి కోసం విశాఖ వచ్చాడు. 15 ఏళ్ల క్రితం నుంచి చేపలు ఉప్పాడ ప్రాంతంలో నివాసం ఉండేవాడు. ఆ తర్వాత భార్య ఇద్దరు కుమారులతో కలిసి చిన్న ఉప్పాడలో నివసిస్తున్నారు.

వారికి కౌన్సిలింగ్

అదే ప్రాంతంలో ఓ కాంట్రాక్టర్ వద్ద సూపర్వైజర్‌గా పని చేస్తున్నాడు నాగభూషణం. విద్యాపంతులైన జాన్ భీమిలిలోని ఓ ప్రైవేట్ టెక్నికల్ ఇన్‌స్టిట్యూట్‌లో పార్ట్ టైం ట్యూటర్‌గా పనిచేస్తున్నాడు. భార్య కూడా ఓ సిమెంట్ దుకాణంలో క్లర్క్‌గా పని చేస్తోంది. నాగభూషణం కుటుంబానికి ఆ ప్రాంతంలో మంచి పేరు ఉంది. అయితే చిన్న ఉప్పాడలో నాగభూషణం ఉండే పరిసర ప్రాంతాల్లో ఉండే ఇద్దరు మైనర్లు, రాజు అనే యువకుడు స్నేహితులు. ఆ ప్రాంతంలో జులాయిగా తిరుగుతూ ఆకతాయి పనులు చేయడంతో ఆ ముగ్గురు గురించి స్థానికులు జాన్ కు చెప్పారు. దీంతో ఒకరోజు జాన్ ఆ ముగ్గురిని పిలిచి కౌన్సిలింగ్ చేశారు. నాలుగు మంచి మాటలు చెప్పి బుద్ధిగా చదువుకొని, సంస్కారంతో ఉండాలని సూచించారు. కాస్త మందలించి అందరితో సక్రమంగా మెలగాలని చెప్పాడు నాగభూషణం.

థిన్నర్ పోసి నిప్పు పెట్టి

అక్కడ నుంచి వచ్చేసిన గరికిన రాజు సహా ఆ ముగ్గురు నాగభూషణంపై కక్ష పెంచుకున్నారు. గత నెల 29న అర్ధరాత్రి ఇంటికి వచ్చి జాన్‌ను పిలిచారు. బయటకు వచ్చి చూసిన జాన్‌పై అప్పటికే సిద్ధం చేసుకున్న థిన్నర్ (పెయింట్‌లో కలిపే ద్రావణం)ను పోశారు. నిప్పు పెట్టి పారిపోయారు. మంటల్లో ఉన్న నాగభూషణం కేకలు పెట్టేసరికి కుటుంబ సభ్యులు, స్థానికులు మంటలను ఆర్పి హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ నాలుగు రోజుల తర్వాత నాగభూషణం ప్రాణాలు కోల్పోయాడని అన్నారు సిఐ రమేష్. పోలీసులు మృతుడి మరణ వాంగ్మూలాన్ని రికార్డు చేశారు. గాయపడగానే నమోదైన ఎఫ్ఐఆర్‌ను హత్య కేసుగా మార్చారు. నిందితులను అదుపులోకి తీసుకున్నారు పోలీసులు. ఇద్దరు నిందితులను మైనర్ల హోమ్‌కు పంపి, రాజును అరెస్ట్ చేసి జైల్లో కూర్చోబెట్టారు. చూశారుగా కేవలం బుద్ధిగా ఉండాలని సూచించడమే నాగభూషణం చేసిన తప్పు. మంచి చేయాలనుకున్న నాగభూషణం చివరకు వాళ్ల చేతిలో హత్యాయత్నానికి గురై ప్రాణాలు కోల్పోవాల్సి వచ్చింది. నాగభూషణం మరణంతో ఆ కుటుంబం కన్నీరు మున్నీరుగా విలపిస్తోంది. ఇటువంటి ఘటనలు చూస్తుంటే సమాజం ఎక్కడికి పోతుంది అన్న ఆందోళన స్థానికుల్లో మొదలైంది.

నారాయణ్ సేవా సంస్థాన్

నర్ సేవా నారాయణ్ సేవ

యొక్క సంయుక్త ఆధ్వర్యంలో

డిసేబుల్డ్ స్క్రీనింగ్ - సెలక్షన్ మరియు ఆపరేషన్ కోసం నారాయణ్ లింబ్ (కృత్రిమ అవయవాలు) మరియు క్యాలిపర్ కొలత శిబిరం

తేది : 07-ఏప్రిల్ 2024, ఆదివారం ఉ | 10.00AM నుండి 4.00PM వరకు

స్థలం : విశ్వనాథ్ కన్వెన్షన్, కళావాణి ఆడిటోరియం, పోర్ట్ స్టేడియం, అక్కయ్య పాలెం, విశాఖపట్నం- (ఆంధ్ర ప్రదేశ్)

క్యాంపింగ్ సేవలు :

- క్లబ్ ఫుట్ మరియు సరిబ్రల్ పాల్సీతో బాధపడుతున్న వికలాంగులను డాక్టర్ పరీక్షించిన తర్వాత ఆపరేషన్‌కోసం ఎంపిక చేస్తారు.
- శిబిరంలో జన్మత : వికలాంగులకు ఉచితంగా పరీక్షలు నిర్వహిస్తారు మరియు వికలాంగ సోదరులు, సోదరీమణులు, ఆర్థులైతే, ఆపరేషన్‌కోసం ఉదయపూర్కు పంపబడుతారు.
- ప్రమాదవశాత్తు అవయవాలు కోల్పోయిన, కాళ్ళు లేని వికలాంగులైన సోదరులు, శిబిరంలో కృత్రిమ అవయవాలు కోసం కొలతలు తీసుకుంటారు.
- శిబిరంలో, వికలాంగ సోదరలు మరియు సోదరీమణులు తమ ఆధార్ కార్డ్ ఫొటోకాపీ మరియు 2 ఫొటోలు, వికలాంగులుల సదరం సర్టిఫికెట్ తీసుకురావాలి.

దరఖాస్తుదారుల

కైలాష్ 'మానవ్'
వ్యవస్థాపకుడు & చైర్మన్
నారాయణ్ సేవా సంస్థాన్

ప్రశాంత్ అగర్వాల్
అధ్యక్షుడు
నారాయణ్ సేవా సంస్థాన్

రిజిస్ట్రేషన్ కోసం సంప్రదించండి వలసిన నెంబర్స్ 040-24743188, 9573938038

www.narayanseva.org | info@narayanseva.org | +91 294 662 2222 | +91 7023509999

ఈ శిబిరంలో, అధిక సంఖ్యలో దివ్యంగా సోదరులు మరియు సోదరీమణులందరూ పాల్గొని శిబిరం యొక్క ప్రయోజనాలను పొందగలరు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Parawada : Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Araku : Cell: 94401 84106,
VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776, Yelamanchili : 9441356676